జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో

పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500

కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600

Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 16 సంచిక 63 విశాఖపట్నం బుధవారం 25 అక్టోబరు 2023 8 పేజీలు వెల : 5.00

## అభివృద్ధి భారతావని కోసం 10 ప్రతినలు... మోదీ పిలుపు



న్యూఢిల్లీ: అభివృద్ధిచెందిన భారతదేశం కోసం ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని, కులతత్వం, ప్రాంతీయతత్వం సమాజంలోని సామరస్యానికి హాని చేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. డవలప్డ్ ఇండియా కోసం ప్రతి ఒక్కరూ 10 ప్రతినలు బూనాలని ఆయన పిలుపునిచ్చారు. ఢిల్లీలోని ద్వారకలో మంగళవారం అత్యంత ఘనంగా జరిగిన దసరా వేడుకల్లో ప్రధాని ప్రసంగించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని, దేశ ప్రజలందరికీ నవరాత్రి, విజయదశమి శుక్షాకాంక్షలని అన్నారు. రావణ దహనం అంటే కేవలం గడ్డిబొమ్మను దహనం చేయడం మాత్రమే కాదని, భరతమాతను కులం, ప్రాంతీయవాదం పేరుతో విడగొట్టాలని చూసే శక్తుల అంశం కూడా అని చెప్పారు. డవలప్డ్ ఇండియా దిశగా ప్రజలంతా 10 ప్రతినలు చేయాలని కోరారు.

# బాబు 'సిక్స్'.. పవన్ 'ఫోర్'

**రాజమహేంద్రి భేటీలో రోడ్‌మ్యాప్ ఖరారు**
**టీడీపీ ఆరు హామీలకు జనసేన ప్రశంస**
**భవన నిర్మాణ కార్మికులు, యువత, రైతులు, సబ్‌ప్లాన్‌నూ చేర్చాలన్న పవన్**
**టీడీపీ ఓకే.. 1న ఉమ్మడి మినీ మేనిఫెస్టో**
**బాబు బయటకు వచ్చాక తుది మెరుగులు**
**ఆపై పూర్తిస్థాయి ప్రణాళిక విడుదల**
**రాజమహేంద్రిలో జేఏసీ తొలి భేటీ**
**బీజేపీ వైఖరిపైనా చర్చ**
**సాఫీగా ఓట్ల బదిలీపైనా దృష్టి**
**ఇప్పటి నుంచే నేతల కసరత్తు**
**జిల్లాలవారీగా సమన్వయ భేటీలు**
**నవంబరు నుంచి జనంలోకి**



అమరావతి : రాష్ట్రంలో వచ్చే ఏడాది ఏప్రిల్లో ఎన్నికలు జరుగనున్నాయి. గట్టిగా 160 రోజుల సమయం మాత్రమే ఉంది. ఇందులో ఒక్క రోజు కూడా వృథా చేయకుండా టీడీపీ, జనసేన నేతలు, శ్రేణులు కలిసికట్టుగా ఇంటింటి ప్రచారానికి వెళ్లాలని నిర్ణయించారు. 160 సీట్లు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. తెలుగుదేశం పార్టీ రాజమండ్రి మహానాడులో ప్రకటించిన ఆరు హామీలకు జనసేనాని పవన్ కల్యాణ్ ప్రతిపాదించిన నాలుగు వాగ్దానాలను కలిపి వచ్చే నెల 1న మినీ మేనిఫెస్టోను విడుదల చేయనున్నారు. రాజమహేంద్రవరంలో సోమవారం జరిగిన ఈ రెండు పార్టీల ఉమ్మడి కార్యాచరణ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. పొత్తు ప్రకటన తర్వాత రెండు పార్టీలూ కలిసి ప్రజల్లోకి వెళ్లడానికి నిర్ణయించిన తొలి కార్యక్రమం ఇదే. సుహృద్భావ వాతావరణంలో అరమరికల్లేకుండా మాట్లాడుకున్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పరస్పరం ఆయా పార్టీల నేతలను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఇద్దరూ ఏకాంతంగా 20 నిమిషాలు చర్చించుకున్నారు. తర్వాత జేఏసీ సమావేశంలో పాల్గొన్నారు.

(మిగతా 2లో..)

## దేశంలో అపారమైన అవకాశాలు

**ప్రస్తుత విద్యావిధానంలో ఎస్‌టిఇఎమ్‌కి ప్రాధాన్యత విజ్ఞాన్స్ స్నాతకోత్సవంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్**



గుంటూరు:ప్రస్తుతం ప్రపంచంలో ఎక్కువ అవకాశాలు కలిగిన దేశం భారత దేశమని కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. గుంటూరు జిల్లా, వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో సోమవారం ఆమె ముఖ్య అతిథిగా పాల్గని ప్రసంగించారు. విదేశాల నుంచి 13 మేజర్ స్టార్టప్ కంపెనీలు మనదేశంలో పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నాయని తెలిపారు.ఈ కంపెనీలు తమ ఉత్పత్తులను మన దేశంలో తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తాయన్నారు. సాఫ్ట్‌వేర్, ఐటి కంపెనీలలో విద్యార్థులు ఉద్యోగాలను వెతుకోక్కుండా మెటీరియల్స్, రేర్ మినరల్స్, మెటీరియల్ సైన్స్, డ్రోన్ టెక్నాలజీ వంటి రంగాలలో పరిశోధనలకు పూనుకోవాలని సూచించారు. దీనికి అనుగుణంగా ప్రస్తుత విద్యావిధానంలో ఎస్‌టిఇఎమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మేథమాటిక్స్)కి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా సహజసిద్ధమైన గ్యాస్ టెక్నాలజీ మీద కూడా పరిశోధనలు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక, శాసన వ్యవహారాల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులందరికీ అపారమైన అవకాశాలు ఉన్నాయని, వాటిని ఒడిసి పట్టుకోవాలని సూచించారు. స్నాతకోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో కృషి చేసిన హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ ఫౌండర్ డాక్టర్ సుబ్బారావ్ పావులూరి, హైదరాబాద్‌లోని విమ్టా ల్యాబ్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ ఎస్‌పి వాసిరెడ్డి, ఇండియన్ చెస్ ప్లేయర్, పద్మశ్రీ, అర్జున అవార్డు గ్రహీత కోనేరు హంపికి విజ్ఞాన్స్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్‌చైర్మన్, ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై పోటెత్తిన భవానీలు..

**'జై దుర్గా జై జై దుర్గా' నినాదాలతో మారుమోగుతున్న గిరులు**



విజయవాడ : ఇంద్రకీలాద్రికి పైకి భవానీలు పోటెత్తారు. జై దుర్గా జై జై దుర్గా నినాదాలతో ఇంద్రకీలాద్రి మార్మోగిపోతుంది. ఇవాళ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో దుర్గదేవీ అమ్మవారు దర్శనం ఇస్తున్నారు. ఓం టర్నింగ్ నుంచి అమ్మవారి సన్నిధానం వరకు క్యూలైన్ లలో భక్తులు వేచి ఉన్నారు. ఇరుముడి శిరస్సున ధరించి అమ్మవారిని దర్శించుకొని భవానీలు తమ దీక్షను విరమిస్తున్నారు. అయితే, శ్రీ రాజరాజేశ్వరీ దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భవాని మాలధారధిలో భక్తులు తరలివస్తున్నారు.ఇక, ఉత్తరాంధ్ర నుంచి పెద్ద ఎత్తున కాలినడకన ఇంద్రకీలాద్రికి భవానీల రాకతో ఇంద్రగిరలన్నీ ఎరుపెక్కాయి. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నంతో పాటు ఉభయ గోదావరి జిల్లాల భారీగా భవానీలు అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటున్నారు. పెద్ద ఎత్తున భవానీల రాకతో.. ముందుగానే అధికారులు దానికి అనుగుణంగా విస్తృత ఏర్పాటు చేశారు. భవానీలు కొండపైకి వచ్చి అమ్మవారి దర్శనం తర్వాత మాల విరమణ కోసం వచ్చే భవానీల కోసం మల్లికార్జున మండపం దగ్గర అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## ఎన్నికలే లక్ష్యం.. యాత్రలే మార్గం..

### ఏపీలో వాడివేడి రాజకీయం..




విజయవాడ: ఏపీ రాజకీయాల్లో పొలిటికల్ టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రధాన పార్టీలన్నీ ఎన్నికల వ్యూహాలకు పదను పెడుతున్నాయి. జనంలోకి వెళ్లేందుకు..యాత్రలకు సిద్ధమయ్యాయి. కౌంట్ డౌన్ మొదలైంది. ఓవైపు.. సామాజిక బస్సు యాత్రకు వైసీపీ రెడీ అవుతుంటే.., మరోవైపు.. నిజం గెలవాలి పేరుతో నారా భువనేశ్వరి, బాబుష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీతో నారా లోకేష్ యాత్ర.. ఇక వై నాట్ 175? అని పిలుపునిచ్చిన జగన్ వైసీపీ క్షేత్రస్థాయి ప్రజాప్రతినిధుల సమావేశంలో బస్సు యాత్రపై దిశా నిర్దేశం చేశారు.

ఏపీ జగన్‌ను ఎందుకు కోరుకుంటుంది? జగన్ ఏపీకి ఎంత అవసరం.. వై ఏపీ నీడ్స్ జగన్ అంటూ ఇంటింటికి వివరించాలనేది వైసీసీ సామాజిక న్యాయ యాత్ర ఉద్దేశం. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్షపై విస్తృతంగా ప్రచారం చేయాలని భావిస్తోంది వైసీపీ. ఆ దిశగా జగన్ దిశా నిర్దేశం చేశారు కూడా. మూడు ప్రాంతాలను కవర్ చేస్తూ 60 రోజులు పాటు సాగేలా సామాజిక న్యాయ యాత్రను డిజైన్ చేశారు. ఈ నెల 26 నుంచి నవంబర్ 9 వరకు మొదటి విడత బస్సుయాత్ర. ఆదివారాలు మినహా మిగిలిన ఆరు రోజుల పాట యాత్ర ఉంటుంది.

(మిగతా 2లో..)

## పొగ.. మంచు.. 158 వాహనాలు ఢీ!

**ఏడుగురి దుర్మరణం.. అమెరికాలో విషాదం**

వాషింగ్టన్, అక్టోబరు 24: ఎగుడుదిగుడులు లేని నున్నటి హైవే! 120 కిలోమీటర్లకు పైగా వేగంతో దూసుకుపోతున్న వాహనాలు!!కానీ.. దట్టంగా కమ్ముకొన్న మంచు.. ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో చెలరేగిన కార్చిచ్చు కారణంగా కమ్ముకొన్న పొగ



వల్ల.. ఒక వాహనం ముందున్న వాహనాన్ని ఢీకొంది! ఆ రెండిటి వెనుకా వచ్చిన మరో వాహనం వాటిని ఢీకొంది. అలా ఒకదాని తర్వాత ఒకటిగా 158 వాహనాలు గుద్దుకొన్నాయి! ఈ తాకిడికి కొన్ని కార్లలో మంటలు చెలరేగి ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో పాతికమందికి పైగా గాయాలపాలయ్యారు. అమెరికాలోని లౌసియానా రాష్ట్రం న్యూఆర్లీన్స్ హైవేపై సోమవారం ఉదయం ఈ ఘోరం జరిగింది.

## భారత్ సహా 7 దేశాలకు వీసాలు లేకుండా శ్రీలంక ఫ్రీ ఎంట్రీ



కొలంబో: శ్రీలంక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహించే ఉద్దేశంతో ఏడు దేశాల టూరిస్టులకు వీసాలు లేకుండా పర్యటక ప్రదేశాల సందర్శనకు అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది. ఈ ఏడు దేశాల్లో ఇండియా, చైనా, రష్యా, మలేసియా, జపాన్, ఇండోనేషియా, థాయ్‌లాండ్ ఉన్నాయి. పైలెట్ ప్రాజెక్టుగా దీన్ని అమలు చేయాలని నిర్ణయించగా, ఈ నిర్ణయం వచ్చే ఏడాది మార్చి 31 వరకూ అమల్లో ఉంటుంది. రాబోయే కాలంలో శ్రీలంకకు వచ్చే పర్యాటకుల సంఖ్య 50 లక్షలకు పెరుగుతుందని ఆదేశం అంచనాగా ఉంది.వీసాలు లేకుండా పర్యటక ప్రదేశాలు చూసేందుకు ఏడు దేశాల టూరిస్టులకు అనుమతి ఇవ్వాలని శ్రీలంక క్యాబినెట్ నిర్ణయం తీసుకున్న విషయాన్ని ఆ దేశ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి అలీ సబ్రీ ఓ ట్వీట్‌లో తెలియజేశారు. ఐలాండ్ దేశమైన శ్రీలంక ప్రధానంగా పర్యాటకరంగంపై ఆధారపడుతోంది. దేశ జీడీపీలో పర్యాటక పరిశ్రమ నుంచి వచ్చే ఆదాయం గణనీయంగా ఉంది. అయితే ఇటీవల కాలంలో కోవిడ్ మహమ్మారి, దేశంలో నెలకొన్న రాజకీయ, ఆర్థిక సంక్షోభం, వ్యవసాయ సంస్కరణలు సక్రమంగా అమలు కాకపోవడం వంటి వరుస సమస్యలు శ్రీలంకను చుట్టుముట్టాయి. ఆర్థిక సంక్షోభం కారణంగా నిత్యావసరాలైన ఆహారం, ఔషధాలు, వంటగ్యాస్, ఇంధనం, టాయెలెట్ పేపర్, చివరకు అగ్గిపెట్టెల వరకూ తీవ్ర కొరత తలెత్తింది. ఇంధనం, వంట గ్యాస్ కోసం స్టోర్ల వద్ద గంటల గంటలు క్యూల్లో సామాన్య ప్రజానీకం నిలబడాల్సిన పరిస్థితి తలెత్తింది. ఈ నేపథ్యంలో తిరిగి పర్యాటకానికి జీవం పోయాలని శ్రీలంక ప్రభుత్వం నిర్ణయించి గత క్యాబినెట్‌లో ఈ అంశాన్ని ప్రధానంగా చర్చించింది. ఏడు దేశాలకు వీసా ఫ్రీ ట్రావెల్‌ను అనుమతించాలని తాజాగా నిర్ణయం తీసుకుంది.

## భారత్‌తో పాటు మరో ఆరు దేశాలకు ఉచిత వీసాలు : శ్రీలంక




కొలంబొ : ఇకపై భారతీయులు ఉచిత పర్యాటక వీసాలతో శ్రీలంకలో పర్యటించవచ్చు. పర్యాటక రంగానికి ప్రోత్సాహం అందించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు శ్రీలంక ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. భారత్‌తో పాటు మరో ఆరు దేశాల్లో ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు శ్రీలంక విదేశాంగ మంత్రి అలీ సబ్రీ ఓ ప్రకటనలో తెలిపారు. తక్షణమే అమల్లోకి రానున్న ఈ పైలెట్ ప్రాజెక్ట్ వచ్చే ఏడాది మార్చి 31 వరకు అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. భారత్‌తో పాటు రష్యా, చైనా, మలేషియా, జపాన్, ఇండోనేషియా, థాయిలాండ్ దేశాల పర్యాటకులు ఎలాంటి రుసుము లేకుండా వీసాలను పొందవచ్చని ఆ ప్రకటనలో తెలిపారు. శ్రీలంక ప్రధాన ఆదాయ వనరైన పర్యాటక రంగంపై . కొవిడ్ మహమ్మారితో పాటు ఆదేశంలో నెలకొన్న రాజకీయ, ఆర్థిక సంక్షోభాలతో తీవ్ర ప్రభావం పడింది. దీంతో పర్యాటక రంగానికి తోడ్పాటు నందించేందుకు శ్రీలంక ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అధికారిక లెక్కల ప్రకారం.. గతేడాది సెప్టెంబర్‌లో 30,000 మందికి పైగా భారత పర్యాటకులు శ్రీలంకను సందర్శించారు. చైనాపై 26 శాతం అధికంతో భారత్ ప్రథమ స్థానంలో నిలవగా, 8,000 మంది పర్యాటకులతో చైనా రెండో స్థానంలో నిలిచింది.

# 2025 నాటికి భోగాపురం ఎయిర్ పోర్ట్..

విజయనగరం, అక్టోబరు 24:ఉత్తరాంధ్ర అభివృద్ధికి చుక్కాని అయిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. ఈ ఏడాది మే 3న ఏపీ సీఎం జగన్ ఎయిర్ పోర్టుకు భూమి పూజ చేసి లాంచనంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. దాదాపు రూ.5 వేల కోట్లతో దీన్ని అభివృద్ధి చేయమన్నారు. 2025 నాటికి 60 లక్షల మంది ప్రయాణించే సామర్థ్యంతో తొలి దశ పనులు పూర్తి చేయాలన్నదే లక్ష్యంతో జీఎంఆర్ సంస్థ అడుగులు వేస్తోంది.విజయనగరం జిల్లా భోగాపురం మండలంలో ఈ విమానాశ్రయం నిర్మాణానికి ప్రభుత్వం 2,203 ఎకరాలు కేటాయించింది. నిర్వాసితుల పునరావాసం, పరిహారం సమస్యలను సంపూర్ణంగా పరిష్కరించింది. దీంతో నిర్మాణ సంస్థ పూర్తి స్థాయిలో పనులు మొదలుపెట్టింది. తొలుత విమానాశ్రయ భూమి చుట్టూ భారీ ప్రహరీ నిర్మాణ పనులు చేపట్టింది. పటిష్టమైన స్తంభాలను నిర్మించి దానిపై పలకలతో దాదాపు 10 అడుగుల ఎత్తు వరకు ఈ ప్రహరీ ఉంది. దానిపై ఇనుప కంచెను ఏర్పాటు చేయనున్నారు.కీలకమైన రన్ వే నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించడానికి నిర్మాణ సంస్థ సన్నాహాలు చేస్తుంది. భారీ విమానాలు దిగడానికి వీలుగా 3.8 కిలోమీటర్ల పొడవున పటిష్టంగా దీన్ని నిర్మించాల్సి ఉంది. భూమి అంతా ఓ క్రమంలో లేకపోవడంతో తొలుత సగటున పది అడుగుల ఎత్తున మట్టితో చదును చేయడానికి సిద్ధం అవుతున్నారు. చెన్నై - కోల్ కతా జాతీయ రహదారిపై ఇటు విశాఖపట్నం, అటు శ్రీకాకుళం, ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు నేరుగా విమానాశ్రయంలోకి వెళ్లేలా అనుసంధాన రహదారిని నిర్మించనున్నారు. జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలకు ఇబ్బంది లేకుండా అనుసంధాన రహదారిని కలిపేందుకు 8 సంఖ్య ఆకారంలో ట్రంపెట్ నిర్మాణం చేపడుతున్నారు. దీని కోసం 25 ఎకరాల భూసేకరణ ప్రభుత్వం ఇప్పటికే పూర్తి చేసింది. సంబంధిత రైతులకు సుమారు రూ.18 కోట్లు పరిహారం చెల్లించింది. ఇక విమానాశ్రయానికి ప్రత్యేకంగా విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు ముక్కం పంచాయతీలో 5.47 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది.విమానాశ్రయంలో వివిధ హోదాల్లో పని చేసే అధికారులు, సిబ్బంది కోసం ప్రత్యేకంగా స్టాఫ్ క్వార్టర్లను జీఎంఆర్ సంస్థ నిర్మించనుంది. ఆ సంస్థ వినతి మేరకు ప్రభుత్వం 25 ఎకరాల భూమి కేటాయించింది. ఇందులో 20 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమి జాతీయ రహదారి నుంచి 8.5 కిలోమీటర్ల దూరంలో ఉంది. విమానాశ్రయం నిర్మాణానికి అవసరమైన భూమి అంతా నిర్మాణ సంస్థకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. సుప్రీంకోర్టు, హైకోర్టు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసులన్నింటిలో ప్రభుత్వం విజయం సాధించింది. 4 గ్రామాల నిర్వాసితులకు దాదాపు రూ.80 కోట్ల వ్యయంతో గేటెడ్ కమ్యూనిటీ తరహాలో పునరావాస కాలనీలను నిర్మించి, మౌలిక వసతులు కల్పించినట్లు చెప్పారు. త్వరలోనే ఎయిర్ పోర్టు పనులన్నీ పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ఎన్నికలే లక్ష్యం.. యాత్రలే మార్గం..

(మొదటిపేజీ తరువాయి)

ఉత్తరాంధ్రలో ఇచ్చాపురం, దక్షిణ కోస్తాలో తెనాలి, రాయలసీమలో శింగనమల నుంచి వైసీపీ బస్సు యాత్ర ప్రారంభం అవుతుంది.

బస్సు యాత్ర షెడ్యూల్:

అక్టోబర్ 27 - గజపతినగరం, నరసాపురం, తిరుపతి
అక్టోబర్ 28 - భీమిలి, చీరాల, పొద్దుటూరు
అక్టోబర్ 30 - పాడేరు, దెందులూరు, ఉదయగిరి
అక్టోబర్ 31 - ఆముదాలవలస, నందిగామ, ఆదోని
నవంబర్ 1 - పార్వతీపురం, కొత్తపేట, కనిగిరి
నవంబర్ 2 - మాడుగుల, అవనిగడ్డ, చిత్తూరు
నవంబర్ 3 - నరసన్నపేట, కాకినాడ రూరల్, శ్రీకాళహస్తి
నవంబర్ 4 - శృంగవరపుకోట, గుంటూరు ఈస్ట్, ధర్మవరం
నవంబర్ 6 - గాజువాక, రాజమండ్రి రూరల్, మార్కాపురం
నవంబర్ 7 - రాజాం, వినుకొండ, ఆళ్లగడ్డ
నవంబర్ 8 - సాలూరు, పాలకొల్లు, నెల్లూరు రూరల్
నవంబర్ 9 - అనకాపల్లి, పామర్రు, తంబళ్లపల్లె

ఇలా రాష్ట్రవ్యాప్తంగా 3 ప్రాంతాల్లో డిసెంబర్ 31 వరకూ 60 రోజుల పాటు సభలు జరుగుతాయి. రాష్ట్రంలోని ప్రతినియోజకవర్గంలో ఈ యాత్ర ఉంటుంది. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి, తలశిల రఘురాంలకు సమన్వయ బాధ్యతలు అప్పగించారు సీఎం జగన్.

# యువతకు ఇష్టమైన రవాణా మార్గంగా మారిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్

హైదరాబాద్: దక్షిణ మధ్య రైల్వే పరిధిలో వందే భారత్ రైళ్లలో 56% మంది ప్రయాణికులు యువకులు మరియు శ్రామిక వర్గాలకు చెందిన వారు ప్రయాణం కొనసాగిస్తున్నారు. భారతదేశం యొక్క రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఆధునీకరణ మరియు సాంకేతిక పురోగతికి ఒక దీపస్తంభంగా నిలుస్తుంది. ఈ రైలు ఆధునిక డిజైన్, అగ్రశ్రేణి సౌకర్యాలు మరియు సమర్థవంతమైన సేవతో, వందే భారత్ ఎక్స్‌ప్రెస్ భారతదేశంలో రైలు ప్రయాణాన్ని కొనసాగిస్తుంది. . అత్యుత్తమ ఇన్-క్లాస్ సౌకర్యాలతో నిండిన సౌకర్యవంతమైన రైలు ప్రయాణ అనుభవానికి ప్రసిద్ధి చెందిన వందే భారత్ రైళ్లు యువత మరియు శ్రామిక వర్గంలో ఇష్టపడే రవాణా మార్గంగా మారింది . ప్రస్తుతం, ఐదు వందే భారత్ రైళ్లు సికింద్రాబాద్ - విశాఖపట్నంతో సహా దక్షిణ మధ్య రైల్వే అధికార పరిధిలో ప్రారంభమవుతున్నాయి సికింద్రాబాద్ - తిరుపతి తిరుపతి - సికింద్రాబాద్‌బీ కాచిగూడ - యశ్వంతపూర్ (హైదరాబాద్ - బెంగళూరు)బీ విజయవాడ - ఎంజీఆర్ చెన్నై సెంట్రల్. ఈ రైళ్లు 100% కంటే



ఎక్కువ ప్రోత్సాహంతో విజయవంతంగా నడుస్తున్నాయి.దక్షిణ మధ్య రైల్వేలో బయలుదేరిన వందేభారత్ రైళ్లలో ప్రయాణిస్తున్న ప్రయాణికుల ఇటీవలి డేటా ప్రకారం, సగటున 29.08% మంది ప్రయాణికులు 25-34 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకులు. అదేవిధంగా, 35-49 సంవత్సరాల మధ్య వయస్సు పరిధిలో, సగటున 26.85% మంది ప్రయాణికులు ఇతర రవాణా మార్గాల కంటే వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించేందుకు ఇష్టపడుతున్నారు . దీని ప్రకారం, దక్షిణ మధ్య రైల్వే పరిధిలో వందే భారత్ రైళ్లలో మొత్తం 56% మంది ప్రయాణికులు యువకులు మరియు శ్రామిక వర్గాలకు చెందినవారు. వందే భారత్‌లో ప్రయాణించే ఇతర వయసుల ప్రయాణికులతో పోలిస్తే ఈ వయస్సు వారు ప్రయాణించే శాతం అత్యధికంగా వుంది . తెలుగు రాష్ట్రాల్లోని సీనియర్ సిటిజన్లు కూడా వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు దాని సౌలభ్యం మరియు వేగం కోసం తమ ఇష్టాన్ని చూపించారు. డేటా ప్రకారం, అన్ని ప్రయాణీకులలో, సగటున 11.81 % ప్రయాణికులు 60o వయస్సు గల వర్గానికి చెందినవారు.వ్ ఉన్నారు వందే భారత్ రైళ్లు వేగవంతమైన ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి మరియు వివిధ విభాగాల మధ్య ప్రయాణ సమయాన్ని భారీ తేడాతో తగ్గించాయి. ప్రవేశపెట్టిన తేదీ నుండి, మొత్తం 7.16 లక్షల మంది ప్రయాణికులు ఇప్పటివరకు దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని ఐదు వందే భారత్ రైళ్ల సేవలను అందిస్తున్నారు ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీఅరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ, సౌకర్యవంతమైన రైలు ప్రయాణ అనుభవంతోపాటు వేగం మరియు తగ్గిన ప్రయాణ సమయం కారణంగా, వందేభారత్ రైళ్లు యువకులు మరియు శ్రామిక వర్గాలకు ఇష్టమైన రవాణా మార్గంగా మారాయని చెప్పారు. ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచడానికి మరియు రైలు ప్రయాణాన్ని మరింత చిరస్మరణీయంగా మరియు సౌకర్యవంతంగా చేయడానికి భారతీయ రైల్వేల నిబద్ధతకు వందే భారత్ రైళ్లు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. వందే భారత్ రైళ్ల సేవలను మరింత మంది రైలు వినియోగదారులు వినియోగించు కోవాలని, విలాసవంతమైన, ప్రపంచ స్థాయి సౌకర్యాన్ని అనుభవించాలని ఆయన కోరారు.

# బాబు 'సిక్స్'.. పవన్ 'ఫోర్'

(మొదటిపేజీ తరువాయి)

160 రోజుల్లో 160 అసెంబ్లీ స్థానాల్లో గెలవాలన్న ప్లాన్-160పై లోతుగా చర్చించారు. రోడ్‌మ్యాప్ ఖరారు చేశారు. 'భవిష్యత్‌కు గ్యారెంటీ' పేరుతో ఒకటో తేదీ నుంచి 45 రోజులపాటు రాష్ట్రంలో ప్రతి ఇంటినీ సందర్శించి తమ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. వాటిపై వారికి నమ్మకం కలిగించడానికి పార్టీ తరఫున ఇంటింటికీ బాండ్లు అందజేయాలని టీడీపీ ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. ఇప్పుడీ కార్యక్రమంలో జనసేన సైతం భాగస్వామి కానుంది. తమ పార్టీ ప్రకటించిన ఆరు హామీల గురించి లోకేశ్ వివరించగా.. బాగున్నాయని జనసేన నేతలు మెచ్చుకున్నారు. వీటికి భవన నిర్మాణ కార్మికులు, యువత, రైతులు, ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధుల వినియోగానికి సంబంధించిన నాలుగు అంశాలను కూడా కలపాలని పవన్ కోరగా.. టీడీపీ నేతలు అంగీకరించారు. నిర్దిష్టంగా తమ ప్రతిపాదనలను ఈ నెలాఖరుకల్లా జనసేన అందిస్తుంది. వాటిని కలిపి రెండు పార్టీల ఉమ్మడి మినీ మేనిఫెస్టోను నవంబరు 1న విడుదల చేస్తారు. టీడీపీ అధినేత చంద్రబాబు జైలు నుంచి బయటకు వచ్చాక ఈ మినీ మేనిఫెస్టోకు మరిన్ని మెరుగులు దిద్ది పూర్తిస్థాయి ఎన్నికల ప్రణాళికను ఖరారు చేస్తారు. ఇక అన్నిటికంటే ప్రధానమైనది.. రెండు పార్టీల మధ్య ఓట్ల బదిలీ సాఫీగా జరగడం. ఇది జరగకుండా చూసేందుకు వైసీపీ అనేక ఎత్తులు వేస్తోందని.. రెండు ప్రధాన సామాజిక వర్గాల మధ్య చిచ్చు రేపడానికి రెండు పార్టీల అభిమానుల పేరుతో వైసీపీ పేటీఎం బ్యాచ్‌లు సామాజిక మాధ్యమాల్లో ఖాతాలు తెరిచి పోస్టులు పెడుతున్నాయని లోకేశ్ ఈ సమావేశంలో చెప్పారు. దీనిని కట్టడి చేయడానికి రెండు పార్టీల సామాజిక మాధ్యమాల బాధ్యులు ఒక సమావేశం ఏర్పాటు చేసుకుని చర్చించాలని, ఉమ్మడిగా పనిచేస్తే వైసీపీని అదుపు చేయడం పెద్ద పని కాదని ఉభయ పార్టీల నేతలు అభిప్రాయపడ్డారు. రెండు పార్టీల నేతలు, కార్యకర్తల మధ్య సుహృద్భావ వాతావరణం ఏర్పడేందుకు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీని ప్రకారం పాత ఉమ్మడి జిల్లాలు యూనిట్‌గా సమావేశాలు పెడతారు. ఒక్కో పార్టీ నుంచి 50 మంది చొప్పున భేటీలకు హాజరవుతారు. రాష్ట్ర స్థాయిలో ఇరు పార్టీల నుంచి ఒక్కో సీనియర్ పర్యవేక్షకులుగా వెళ్తారు. కింది స్థాయిలోని రాజకీయ వాతావరణంపై ఈ సమావేశాల్లో చర్చించి ఉమ్మడి వ్యూహం రూపొందించుకుంటారు. ఏవైనా సమస్యలుంటే పరిష్కారంపై ఆలోచన చేస్తారు. కలిసి కూర్చోవడం వల్ల ఐకమత్యం పెరుగుతుందని సమావేశం అభిప్రాయపడింది. ఇప్పటికే అనేక నియోజకవర్గాల్లో కలిసి పనిచేస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేసింది. రాష్ట్ర స్థాయిలోనూ పవన్, లోకేశ్ మినహాయించి మిగిలిన సమన్వయ కమిటీ నేతలు తరచూ సమావేశమై.. ఉమ్మడి రాజకీయ వ్యూహం ఖరారు చేసుకుని దాని ప్రకారం ముందడుగు వేయాలని నిశ్చయించారు. ఈ బంధం పదేళ్లు పైనే కొనసాగాలి.. టీడీపీ-జనసేన మైత్రి వచ్చే ఎన్నికల వరకే కాదని.. కనీసం పదేళ్లు.. ఇంకా కుదిరితే ఆ పైన కూడా కొనసాగేలా చూసుకోవాలని పవన్ ఈ భేటీలో వ్యాఖ్యానించారు. 'మన మధ్య పొత్తు కుదరదని వైసీపీ అనుకుంది. కుదరకుండా చూడడానికి రకరకాల ప్రయత్నాలు చేశారు. కానీ ఆపలేకపోయారు. వైసీపీ దుర్మార్గాలు, రాజకీయ వేధింపులు, అవినీతి పాలన పరాకాష్ఠకు చేరాయి. చంద్రబాబు వంటి అత్యంత సీనియర్ నాయకుడిని దుర్మార్గంగా జైల్లో పెట్టా రు. ఆయన్ను అక్కడ చూడగానే ఇక పొత్తు ప్రకటన తక్షణం చేయాల్సిన అవసరం వచ్చిందని నిర్ణయం తీసుకున్నాను' అని ఆయన వివరించారు. ఎన్నికలకు ఇంకా 160 రోజులే ఉందని, ప్రతి రోజును ఒక మైలురాయిగా పెట్టుకుని పనిచేయాలని స్పష్టం చేశారు.

బాబు దార్శనికత కళ్ల ముందు..

'మా అభిమానులు నన్ను సీఎంగా చూడాలని అంటుంటారు. కానీ ఇప్పుడు రాష్ట్రం ఎటువంటి పరిస్థితుల్లో ఉందో కూడా చూడాలి. చంద్రబాబు అనుభవం ఇప్పుడు చాలా అవసరం. రాళ్లు రప్పలు తప్ప మరేమీ లేనిచోట ఆయన సంపన్న నగరాలు సృష్టించారు. గత కాలంలో ఆయన విజన్-2020 ప్రణాళిక రూపొందిస్తే ప్రతిపక్షాలు 420 ప్రణాళిక అని విమర్శించేవి. అప్పట్లో నాకు కూడా సదభిప్రాయం లేదు. కానీ ఇప్పుడు హైదరాబాద్, సైబరాబాద్ చూస్తే ఒక నేత దార్శనికత ఒక రాష్ట్రాన్ని ఎంత అభివృద్ధి చేయగలదో కళ్ల ముందు కనిపిస్తోంది. జగన్ పాలన ఆంధ్రప్రదేశ్‌ను సర్వనాశనం చేసింది. దీనిని మళ్లీ పునాదుల నుంచి నిర్మించుకుని రావాలి. దానికి చంద్రబాబు అనుభవం కావాలి' అని అన్నారు. రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వం ఉంటే అభివృద్ధి సాఫీగా జరుగుతుందని, అందుకే పొత్తు కోసం తానే ఒకడుగు ముందుకు వేశానని పేర్కొన్నారు. ప్రతి పనినీ ముందు చూపుతో ఆలోచించడం, దాని కోసం గొడ్డు చాకిరీ చేయడం ఒకటే చంద్రబాబుకు తెలిసిన పని అని.. సినిమాలు, షికార్లు, విశ్రాంతి ఆయనకు పట్టవని మాజీ మంత్రి యనమల వ్యాఖ్యానించారు.

బీజేపీతో లాభం ఉంటుందా?

బీజేపీ గురించీ సమన్వయ సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. తాను ఇప్పటికీ ఎన్‌డీఏలోనే ఉన్నానని, టీడీపీ-జనసేన కూటమిలోకి బీజేపీ కూడా వస్తుందన్న ఆశ తనకుందని పవన్ చెప్పారు. వైసీపీకి, సీఎం జగన్‌కు బీజేపీ నాయకత్వం అన్ని విధాలా అండదండలు ఇస్తోందన్న అభిప్రాయం ప్రజల్లో వ్యాపించిందని, ఈ సమయంలో బీజేపీని చేర్చుకున్నా ఓట్లపరంగా లాభం కనిపించడం లేదని టీడీపీ నేత ఒకరు వ్యాఖ్యానించారు. ఒకరిద్దరు జనసేన నేతలూ ఇది నిజమేనని సమర్థించారు. లోకేశ్ మాత్రం.. 'ఏం జరుగుతుందో చూద్దాం. ఇప్పటికిప్పుడు ఏమీ చెప్పలేం. బాస్ (చంద్రబాబు) బయటకు వస్తేగాని స్పష్టత రాదు' అని అన్నారు.

# కంటి నీరు తెప్పిస్తున్న ఉల్లిపాయలు

విశాఖపట్టణం, అక్టోబరు 24 :కూరగాయల ధరలు సామాన్యుడికి చుక్కలు చూపిస్తున్నాయి. నెలన్నర క్రితం వరకు టమాటా రేట్లు చూసి వినియోగదారులు బెంబేలెత్తిపోయారు. దాని తరువాత పచ్చి మిర్చి ధరలు మండిపోయాయి. కొత్తిమీర వాసన కూడా చూడలేని పరిస్థితి ఏర్పడింది. క్రమక్రమంగా ఒక్కొక్కటి దిగొచ్చిన తరుణంలో ఇప్పుడు షాక్ ఇవ్వడానికి ఉల్లి రెడీ అవుతోంది. టమాటాల ధరలు అదుపులోకి వచ్చి సామాన్య జనాలు ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలో వినియోగదారులకు షాకిచ్చేందుకు ఉల్లి సిద్ధమైంది. ప్రస్తుతం కిలో ఉల్లి రూ.45 నుంచి రూ.50 పలుకుతున్నాయి. పండుగ సీజన్ ప్రారంభం కావడంతో సామాన్య ప్రజల బడ్జెట్‌కు గండిపడింది. టమాటా ధరల పెరుగుదలతో ఇబ్బంది పడిన ప్రజలు తాజాగా ధరలు మళ్లీ పెరుగుతాయని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ఏపీలోని విశాఖపట్నంలో కిలో ఉల్లిని రూ.50కి విక్రయిస్తున్నారు. రైతుబజార్‌లో కిలో ఉల్లి ధర రూ.40గా ఉంది. తిరుపతిలో రూ.40 వరకు పలుకుతోంది. మార్కెట్‌లోకి కొత్త ఉల్లి ఉత్పత్తి అనుకున్న స్థాయిలో రాకపోవడమే ఇందుకు కారణమని వ్యాపారులు చెబుతున్నారు. ఈసారి రుతుపవనాల రాక ఆలస్యమైందని ఫలితంగా ఉల్లి దిగుబడిపై ప్రభావం చూపిందని నిపుణులు చెబుతున్నారు. దీంతో ధరలు భారీగా పెరిగినట్లు చెబుతున్నారు. ఏపీలో ఉల్లి దిగుబడి తగ్గిపోయింది. దీంతో వ్యాపారులు కర్ణాటకలోని రానుల్, బళ్లారి నుంచి దిగుమతి చేసుకునేవారు. స్థానిక దిగుబడి, కర్ణాటక దిగుమతులు కలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో సరిపడినంతా ఉల్లి ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితి దిగజారిపోయింది. రాష్ట్రంలో ఉల్లి పంట లేకపోవడం, కర్ణాటకలోని రాణుల్, బళ్లారి నుంచి అవసరానికి సరిపడా ఉల్లి సరఫరాలు లేకపోవడంతో ఆంధ్రప్రదేశ్‌లో ఉల్లికి భారీ కొరత ఏర్పడింది. దీంతో వ్యాపారులు సైతం మహారాష్ట్ర నుంచి ఉల్లిని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్షాభావ పరిస్థితుల కారణంగా దేశవ్యాప్తంగా ఉల్లి సాగు దాదాపు 120 రోజులు ఆలస్యమైంది. దీంతో నవంబరు మొదటి వారం నుంచి కొత్త ఉల్లి మార్కెట్‌లోకి వచ్చే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. ఆ తర్వాత ఉల్లి ధరలో కొంత తగ్గుదల ఉండవచ్చని తెలిపారు. అప్పటి వరకు ప్రజలపై భారం తప్పదని అభిప్రాయపడ్డారు. పండగ సీజన్లో ధరలు మరింత పెరిగే అవకాశం ఉండడంతో ప్రజల్లో ఆందోళన మొదలైంది. దసరాకు ముందుగానే ధరలు పెరగడంతో మధ్య తరగతి ప్రజల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. నవంబర్లో కొత్త ఉల్లి మార్కెట్‌లోకి అందుబాటులోకి వచ్చే వరకు ఉల్లి ధరల ఘాటును సామాన్యులు భరించడం తప్పేలా కనిపించడం లేదు. గత ఆగస్టులో ఉల్లి ధరలు ఆకాశాన్నంటాయి. రంగంలోకి దిగిన కేంద్రం మార్కెట్‌లో ఉల్లి ధరలను కంట్రోల్ చేసేందుకు చర్యలు చేపట్టింది. ఉల్లి ఎగుమతులపై డిసెంబర్ 31 వరకు 40 శాతం సుంకం విధించింది. అలాగే వినియోగదారులకు ఉపశమనం కల్పించడానికి కిలో రూ.25 ధరకు విక్రయించాలని నేషనల్ కో ఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. అంతే కాదు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి తక్కువ ధరకే ప్రజలకు ఉల్లి అందించారు. తాజాగా ధరలు పెరుగుతుండటంతో వినియోగదారుల్లో ఆందోళన నెలకొంది. గతంలో మాదిరి రాయితీపై ఉల్లి అందించాలని కోరుతున్నారు.

# పోలీస్ తులసి వనంలో గంజాయి మొక్కలు

ఏలూరు, అక్టోబరు 24 :ఖాకీలు వాళ్లతో చెట్టా పట్టాలేసుకుని తిరగటం వివాదాస్పందంగా మారుతుంది. గతంలో ఏలూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్ పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఘటనలో అప్పటి యస్.ఐ వి.ఆర్ కి వెళ్లారు. ఇక తాజాగా అదే స్టేషన్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్ రాయుళ్ల తో పోలీసుల నగదు లావాదేవీలు బయటకు రావటం సంచలనంగా మారింది. ఏలూరులో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారని.. టూ టౌన్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు దాడులు నిర్వహించారు. గానుగులపేట ఏరియాలో మున్సిపల్ కార్పొరేషన్‌లో వర్క్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న నారాయణపు శ్రీనివాస్ అలియాస్ వాసు ఇంటిపై దాడి చేసి రూ.30,800ల నగదు, 6 సెల్ ఫోన్లు, లాప్ టాప్, టీవీ స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో సెల్ ఫోన్లను పోలీసులు పరిశీలించటంతో అందులో భీమవరపు సురేష్ అనే వ్యక్తి పాత్ర ఉందనే విషయాన్ని పోలీసులు ధృవీకరించుకున్నారు. అతనిపై చర్యలకు పోలీసులు రంగం సిద్ధం చేస్తుండగా భీమవరపు సురేష్ కొన్ని ఆధారాలను ఉన్నతాధికారులకు పంపాడు. టూ టౌన్ కానిస్టేబుల్ సీతయ్య అతనితో నగదు లావాదేవీలకు సంబంధించి జరిపిన సంభాషణలు, ట్రాన్సాక్షన్ స్క్రీన్ షాట్స్, తన ఇంటికి వచ్చిన పోలీసులు సి.సి కెమెరా ఫుటేజ్ వివరాలు బహిర్గతం చేశాడు. దీంతో ఒక్కసారిగా ఏలూరు పోలీసుల పరిస్థితి రివర్స్ అయింది. ఇవన్నీ వెలుగులోకి రాగానే కానిస్టేబుల్ సీతయ్యను ఎస్పీ మేరీ ప్రశాంతి విధుల నుంచి సస్పెండ్ చేశారు. ఆడియోలో కొందరు అధికారుల పేర్లను ప్రస్తావించటంతో వారి బ్యాంకు లావాదేవీలపైనా అధికారులు విచారిస్తున్నారు.మరోవైపు పరమేశ్వరుడికి మరోపేరు పెట్టుకున్న ఓ కానిస్టేబుల్ వ్యవహారం ఇటీవల ఎస్పీ కార్యాలయంలో చర్చనీయాంశంగా మారింది. దీర్ఘకాలంగా అక్కడే పని చేసే అతడు ఏలూరుకు చెందిన బిల్డర్‌తో లావాదేవీలు జరిపాడు. ఇన్‌కంటాక్స్ కోసమంటూ బ్యాంక్ లోనుపై బిల్డర్ నుంచి ఫ్లాట్ కొనుగోలు చేశాడు. బిల్డర్‌కు పూర్తి డబ్బు చెల్లించకుండా సుమారు రూ.10 లక్షలు వెనక్కు తీసుకున్నాడు. మొత్తం బ్యాంక్ లోను ప్రస్తుతం బిల్డర్ కడుతుండగా, మంజూరైన లోన్ అమౌంట్లో కొంత డబ్బు బిల్డర్ దగ్గరే ఉంది కాబట్టి దానికి ఎదురు వడ్డీ కట్టమని కానిస్టేబుల్ బెదిరింపులకు దిగాడు. దీంతో ఉత్తి పుణ్యానికి ఆస్తి రాయించుకోవటంతో పాటు కానిస్టేబుల్ ఎదురు డబ్బులు డిమాండ్ చేయటంతో మొత్తం బ్యాంక్ ట్రాన్సక్షన్, వాట్సాప్ చాటింగ్‌లు, ఫోన్ సంభాషణలు అన్నీ పోలీసు ఉన్నతాధికారులు అందచేశాడు బాధిత బిల్డర్.. దీంతో ఎస్పీ కార్యాలయం నుంచి అతడిని ఏజెన్సీలోని ఓ పోలీసు స్టేషన్‌కు బదిలీ చేశారు అధికారులు.. దీంతో తన పలుకుబడి ఉపయోగించి బిల్డర్‌ను స్టేషన్‌కు పిలిపిస్తుండటంతో బాధితుడు ఉన్నతాధికారుల సలహా మేరకు లీగల్‌గా ముందుకు వెలుతున్నట్లు సమాచారం..నిస్సిగ్గుగా అనధికార లావాదేవీలు చేయటం, అవినీతికి పాల్పడి తరుచూ ఖాకీలు దొరికి పోతుండటం ప్రస్తుతం ఏలూరులో చర్చ నీయాంశంగా మారింది. ఇలాంటి వ్యక్తులు రాజకీయ నాయకులను అడ్డం పెట్టుకుని ఉన్నతాధికారులపై వత్తిడి తీసుకువచ్చేందుకు సైతం వెనుకాడటం లేదు. దీంతో ఖాకీలపై ప్రజల్లో వ్యతిరేక భావన పెరుగుతుందనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సీరియస్ యాక్షన్ తీసుకుని తులసి వనంలో ఉన్న గంజాయి మొక్కలను ఏరి పారేయాల్సిన అవసరం ఉందని ప్రజలు బహిరంగంగా పేర్కొంటున్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఘనంగా నిర్వహించిన సెమీ పూజ



మధిర అక్టోబర్ 24 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు దసరా పండగ సందర్భంగా జమ్మి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు కపిలవాయి జగన్మోహన్రావు మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి నాము అని తెలియజేసినారు. ఈ రోజున చివరి రోజు సందర్భంగా సమీ వృక్షం జమ్మి చెట్టు దగ్గర పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు సకల సదుపాయాలతో ఎటువంటి ఆటంకం లేకుండా అమ్మవారిని దర్శించుకుని భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే ఈ నవరాత్రి రోజులు ప్రతి ఒక్క భక్తుడు సహకరించినందుకు పేరుపేరునా దేవాలయ కమిటీ అధ్యక్షుడు కపిలవాయి జగన్మోహన్రావు మరియు కమిటీ సభ్యులు ధన్యవాదాలు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు

## సాయిబాబా దేవాలయంలో సాయి పూలాభిషేకం



మధిర అక్టోబర్ 24 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శ్రీ శిరిడి సాయిబాబా మందిరంలో దసరా సందర్భంగా సాయిబాబా కు పూలాభిషేకం ప్రత్యేక అభిషేకాలతో సాయి పూలాభిషేకం అలంకార%శీ% భక్తులందరికి దర్శనమిచ్చిన సాయిబాబా దేవాలయం దసరా పండుగ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ముఖ ద్వారం నుండి దర్శించు భక్తులు దర్శించుకున్నారు . పూజ అనంతరం భక్తులకు దర్శనమిచ్చిన సాయి పోలాభిషేకం అలంకారం, దసరా పండుగ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక భజన కార్యక్రమం సాయి ఏక నామ భజన కార్యక్రమం కనుల పండగ సాయి ఏకనామం హోరెత్తిన భజన అనంతరం హనుమాన్ చాలీసా పల్లకి సేవ స్వామి వారి ప్రత్యేక హారతులు సాయి అనంతరం.పూజ చేయించుకునే సాయి కృప పాత్ర అయరు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయిబాబాను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు

దసరా పండుగ సందర్భంగా సాయిబాబా దేవాలయం జమ్మి పూజా కార్యక్రమం నిర్వహించబడును.కావున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని పెద్ద ప్రసాదాలు స్వీకరించి సాయి కృపకు పాత్రులు అయ్యారు

## దేశభక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో లడక బజారులో ఘనంగా బతుకమ్మ సంబరాలు



మధిర పట్టణంలోని లడకబజారు నందు దేశభక్త యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీదేవి నవరాత్రులను అత్యంత వేగంగా నిర్వహిస్తున్నారు. బతుకమ్మ పండుగ చివరి రోజైన ఆదివారం నాడు అత్యంత వైభవంగా బతుకమ్మలను పేర్చి దేశభక్తి యువజన సంఘంలడక బజార్ మహిళలు కోలాటంతో ఆనందంగా ఆడి పాడారు. అనంతరం స్థానిక మధిర చెరువులో బతుకమ్మలను సాగనంపారు. ఈ సందర్భంగా మహిళలకు పసుపు కుంకుమలను అందజేశారు ఈ కార్యక్రమంలో దేశభక్తి యువజన సంఘం సభ్యులు భక్తులు ప్రజలు పాల్గొనడం.

## దసరా పండుగా సందర్బంగా ముస్లిం మైనార్టీ సోదరులకు విందు



మేడిపల్లి, అక్టోబర్ 24 (ప్రజాపాలన ప్రతినిధి) :మాజీ కార్పొరేటర్ గంథం జ్యోత్స్న నాగేశ్వ రావు అధ్వర్యంలో డివిజన్ పరిధిలోని ముస్లిం మైనార్టీ సోదరు లకు విందు భోజనం ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు,పరీదుద్దీన్, అశ్వక్,సలీమ్, ముజఫర్,అమీద్,పరీదుద్దీన్, హుస్సేన్,సోఫీ,నిజమ్, సమీర్, సాలార్, ఫయాజ్, జహంగీర్,నజీర్,సలీమ్,అశ్వక్ ఉల్లా,అక్బర్,జహంగీర్, అలాగే బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,కొప్పు నర్సింగ్ రావు,తుట్ నరసింహా,వెంపటి శ్రీను,చంబు సాయి,శ్రీకాంత్ గౌడ్,మనీష్,ఆలే రమేష్ ,నందు,రవి, తదితరులు పాల్గొన్నారు.

# డబ్బు కోసం అమ్ముడుపోయే నాయకులు పార్టీ ఫిరాయిస్తున్నారు



తాండూరు, ప్రజాపాలన ప్రతినిధి: డబ్బు కోసం అమ్ముడుపోయే నాయకులు పార్టీ ఫిరాయిస్తున్నారని తాండూర్ శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం సాయంత్రం తాండూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగించారు .టిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక కొందరు బి ఆర్ ఎస్ నాయకులు పార్టీ ఫిరాయించారని సిగ్గు లేదా అని ప్రశ్నించారుప్రజలేమి అంత అమాయకులు కాదు ప్రజలు అన్ని గమనిస్తున్నారు. కన్నతల్లికి ద్రోహం చేసిన దౌర్భాగ్యులు అని చెప్పి తెలియజేస్తున్నాను. నిజాయితీ అయిన నిజాయితీపరులుగా బిఆర్ఎస్ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలుగా మనం తప్పకుండా మన పార్టీ పవర్ చూపెడతాం మన అధినేత తప్పకుండా రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయం ఎవ్వరు కూడా టెన్షన్ పడాల్సిన అవసరం లేదు వాళ్లని తిట్టండి వాళ్లని కొట్టండి మేమున్నాం .మన పార్టీ ఉంది మన అధినేత ఉన్నాడు కాబట్టి ఎవ్వరు కూడా భయపడాల్సిన అవసరం లేదు. తప్పకుండా మీరు ఇప్పటికైనా మీరు చేసిన తప్పుని మీరు వీలైతే మళ్లీ మా ద్వారాలు మీకు ఓపెనింగ్ ఉన్నాయి. తప్పకుండా మరి మీ పైన ఏం చేయాలి ఈ సమయంలో పార్టీకి ద్రోహం చేసిన వాళ్ళు మరి ప్రతి ఒక్కరు కూడా ఎన్నికల సమయంలో అందరం కూడా కలిసి మెలిసి చిన్నా పెద్దా అని తేడా లేకుండా సామాన్య కార్యకర్త నుంచి పోరాడి భారత రాష్ట్ర సమితి పథకాన్ని మనం తాండూర్లో ఎగరేద్దాం అని చెప్పిన తెలియజేస్తూ మరి ఈరోజు ఈ అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కరణం పురుషోత్తం రావు, పిఎసిఎస్ చైర్మన్ రవి గౌడ్, మండల ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ వెంకటరామిరెడ్డి, జెడ్పిటిసి సిద్ధరాల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విట్టల్ నాయక్, బషీరాబాద్ మండల బిఆర్ఎస్ చైర్మన్ నర్సిరెడ్డి, వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్ రెడ్డి రంగారెడ్డి జన్మదిన వేడుకలు



ఇబ్రహీంపట్నం సెప్టెంబరు 24 ప్రజాపాలన ప్రతినిధి: భారీ ర్యాలీలతో క్యాంపు కార్యాలయం కు చేరుకుని జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి భూపతిగళ్ళ మహిపాల్బ్యాండ్ మేళాలతో టపాసులు పేలుళ్లతో.. వందలాది మంది కార్యకర్తల తో కలిసి ర్యాలీ నిర్వహించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంకాల కరుణాకర్ బూడిద రాఘవేందర్ రెడ్డి ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ.. టిపిసిసి ఉపాధ్యక్షులు.. మల్ రెడ్డి రంగారెడ్డి గారి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని విజయదశమి రోజున ఎంఆర్ఆర్ యువసేన %ూ% బ్లాక్ అధ్యక్షులు.. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంకాల కరుణాకర్ మరియు బూడిద రాఘవేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో భారీ ఎత్తున జన్మదిన వేడుకలను జరపడం జరిగింది.. ఈ సందర్భంగా వందలాది మంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తలపాగలు ధరించి జన్మదిన వేడుకల్లో పాల్గొనడం జరిగింది.. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేసిన కేకును.. భారీ గజమాల.. తలపాగ.. కరవాలం బహుకరించి మల్ రెడ్డి రంగారెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో..టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి. %ూ%- బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాండు రంగారెడ్డి.. వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి. ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ కొత్త ఆర్థిక ప్రవీణ్ గౌడ్. మండల పార్టీ అధ్యక్షులు జడల రవీందర్ రెడ్డి. ఆకుల నందు. కోడూరి రమేష్. ఎంపీటీసీ ఆంజనేయులు. నరేందర్. ముచ్చర్ల సంపత్. ఎమ్ ఆర్ ఆర్ యువసేన అధ్యక్షులు నీళ్ళ మహేష్ గౌడ్. అఖిల్ ఖాన్ వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డిని సన్మానించిన కౌన్సిలర్ శ్రీలత అనిల్ కుమార్



ఇబ్రహీంపట్నం సెప్టెంబరు తేదీ 24 ప్రజాపాలన ప్రతినిధి: త్రిపుర గవర్నర్ గా పదవి వరించిన సందర్భంగా నల్లు ఇంద్రసేనారెడ్డి బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ మలక్పేట్ ఎమ్మెల్యే కి కరాడి శ్రీలత అనిల్ కుమార్ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ ఆధ్వర్యంలో ఉమార్ ఖాన్ గూడ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో త్రిపుర గవర్నర్ గారిని సన్మానించడం జరిగింది దసరా పురస్కరించుకొని వారికి శుభాకాంక్షలు తెలపడంతో పాటు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరాడి శ్రీలత అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఉంటూ ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చెందేటందుకు వారి కృషిని అకుంఠిత దీక్ష సంకల్పంతో మా ప్రాంతం గానీ మా యొక్క నియోజకవర్గంగానే దేశంలోనే దిక్సూచిగా మారేటందుకు వారి యొక్క మార్గంలో మేమంతా కంకణ బద్ధులమై పనిచేస్తామని ఇంద్రసేనా రెడ్డి కి ఉమార్ ఖాన్ గూడ ప్రజలకు విడదీయలేని బంధం ఉందని పాత మలక్పేట్ ప్రాంతంలో మా గ్రామానికి ఉన్న పెద్దదిక్కుగా వారు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని వారి కృషితోనే మా గ్రామం యొక్క అభివృద్ధి జరిగిందని అలాంటి వారికి గవర్నర్ పదవి రావడం మాకందరికీ వచ్చినట్టుగా భావిస్తూ సన్మానించుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నల్ల యాది రెడ్డి , నల్ల ధర్మారెడ్డి , బాల్ రెడ్డి నల్ల మల్లారెడ్డి , గజ్జల బలవంత్ రెడ్డి , ఓనమాల లక్ష్మారెడ్డి , తూల శంకరయ్య గౌడ్ బండారు దానయ్య , పండుగల రామ్ పుట్టల దీక్షిత్, చింతాల పృథ్వితేజ, గొట్టయోజిత్ యువాచ్, గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## వైద్యం కోసం నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేయండి



మధిర అక్టోబర్ 24 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మడుపల్లి గ్రామ ఎస్సీ కాలనీ కు చెందిన మందుల క్రిష్ణ అనే వ్యక్తి గత కొంతకాలంగా క్యాన్సర్ తో బాధపడుతున్నారు.ఇతనికి భార్య,ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు.ఇంతకు ముందు భార్య కూలి పనికి వెళ్ళేది ఇప్పుడు భర్త ఆరోగ్య బాగలేకపోవటం వల్ల ఇంట్లో నే ఉంటుంది.7 నెలల క్రితం తొడ దగ్గర క్యాన్సర్ రావటంతో అప్పుడు ఆపరేషన్ చేపించటం జరిగింది. అప్పుడు సుమారు 3 లక్షలు వరకు అయింది.మళ్ళి ఇప్పుడు అదే తొడ దగ్గర మరియు ఊపిరితిత్తులకు క్యాన్సర్ వచ్చింది.ఇప్పుడు వరంగల్ ప్రతిమ హాస్పటల్ లో చికిత్స జరుగుతుంది .దీనికి వైద్యం లినెలకి ఒక కిమోలి ఎక్కించాలి అలా 10నెలలు 10 కిమో లు ఎక్కించాలి అని డాక్టర్లు చెప్పారు. లి2,00,000/-లి రూపాయలు ఖర్చు అవుతుంది అని డాక్టర్లు చెప్పారు.చాలా నిరుపేద కుటుంబం కు చెందిన వారు కావడంతో, వారి వద్ద ఇంత ఆర్థిక స్థోమత లేదు. కావున మానవతా దృక్పథంతో ఈ కుటుంబానికి మీకు తోచిన విధంగా ఆర్థిక సహాయం చేసి, వైద్యానికి సహాయ సహకారాలు అందజేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. వారి కుటుంబ సభ్యులు తెలుపుతూఫోన్ పే 9398066323మందా నితిన్ కుమార్ మడుపల్లిఫోన్ పే 9704398868కుంపటి తంబి, మడుపల్లి వారి కుటుంబ సభ్యులు ఈ నెంబరు ఆర్థిక సాయం చేయగలరు

## దసరా సందర్భంగా ఎమ్మెల్యేను కలిసిన వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి



ఇబ్రహీంపట్నం సెప్టెంబరు తేదీ 24 ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వ్యాపారస్తులుతో కలిసి మంచిరెడ్డి కిషన్ రెడ్డి కి దసరా శుభాకాంక్షలు తెలిపిన మున్సిపాలిటీ వైస్ చేర్మెన్ ఆకుల యాదగిరి పొగాకు మల్లప్ప నెల్లి కుమార్ అప్ప ఆలూరి వెంకటేష్ కసరామోని మల్లేష్ పసునూరి వినోద్ అడ్వకెట్ జగన్ కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# సుద్దుల బతుకమ్మ వేడుకలు



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి సుద్దుల బతుకమ్మ ఆటపాటలు ఆదివారం రోజు తాండూర్ జూనియర్ కళాశాల మైదానంలో వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి గాయని గాయక కళాకారుని మధుప్రియ రాత్రి సమయంలో ఆటపాటలతో తాండూర్ మారు మోగింది . శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ స్వప్న, చైర్మన్ దీపా నర్సింలు ప్రజా ప్రతినిధులు బతుకమ్మ పాటలు ఆడారు. బతుకమ్మ సందర్భంగా ఆటపాటలతో గుంపులు గుంపులుగా విడిపోయి పాట పాటలో ఆడారు. బృందం పాటలతో ఆకట్టుకుంది డాన్స్ తో పాటలతో మధుప్రియ కూడా డాన్స్ ఆడి పాటలు పాడారు నూతన తెలంగాణ ప్రభుత్వం రావడానికి అందరం కృషి చేస్తున్నామని చల్లంగా చూడాలని ఆటపాటలతో దుర్గామాతను మైసమ్మ తల్లిని వేడుకున్నారు వివిధ గ్రామాల నుంచి పట్టణం నుంచి బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొనడానికి జనం వైభవంగా జరుపుకున్నారు. ఆటపాటలతో జనం మహిళలు కళాకారులు ముద్దుల బతుకమ్మ ఆటపాట కరకం వైభవంగా జరిగింది.

## శ్రీ ధర్మశాస్త్ర మధిర స్వామి అయ్యప్ప దేవాలయం నేటి నుండి స్వామి అయ్యప్ప సకల దేవతల మాలదారులు మహా అన్నదానం



మధిర అక్టోబర్ 24 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో లడక బజారులో శ్రీ ధర్మశాస్త్ర స్వామి అయ్యప్ప దేవాలయంలో శ్రీ స్వామి అయ్యప్ప వారి ఆశీస్సులతో భక్తుల సహాయ సహకారములతో 25 అక్టోబర్ 2023 నుండి 27 డిసెంబర్ 2023 వరకు సకల దేవత మాలాధారులకు మధ్యాహ్నం ఒంటిగంటకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున మాలదారులు అన్నప్రసాదాన్ని స్వీకరించి శ్రీ స్వామి అయ్యప్ప వారి కృపకు పాత్రులు కాగలరని వారు తెలిపారు .

## దేవీ నవరాత్రులలోఅన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన డా.కోట రాంబాబు



మధిర అక్టోబర్ 24 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో దేవీ నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా మధిర లోని శివాలయం రోడ్ నందు రోషన్ బ్యాచ్ వారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారి విగ్రహం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లిడా.కోట రాంబాబులి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ వారు డా.కోట రాంబాబు కి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. విచ్చేసిన భక్తులకు, మహిళలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసి ఆ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరి మీద వుండాలని కోరారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నదానం వితరణ చేశారుఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మహిళలు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం


బుధవారం 25,అక్టోబరు 2023

## చరిత్ర, సైన్స్‌పై కేంద్రం దాడి ఎందుకు ?

మరోవైపు చరిత్రలో తమ భావజాలానికి వ్యతిరేకంగా ఉన్న అనేక అంశాలను మార్చే ప్రయత్నం తీవ్రతరం చేసింది. పాలకులు మారుతుంటారు కానీ చరిత్ర మారదు. మొఘలుల చరిత్రను పాఠ్యపుస్తకాల నుంచి తొలగించినప్పటికీ తాజ్‌మహల్, ఫతేపూర్ సిక్రీ వంటి అనేక చారిత్రక కట్టడాలు, నిర్మాణాలు, మొఘలుల కాలం నాటి సాంస్కృతిక గుర్తులు ఈ దేశంలో విస్తరించి ఉన్నాయి. వాటిని ఎవరూ మార్చలేరు కదా? చరిత్రకు సంబంధించిన కొన్ని ప్రత్యేక అంశాలను తొలగించడం రెండు రకాల పౌరులను తయారు చేస్తుంది. అదే విధంగా సమాజంలోని చీలికలకు దారి తీస్తుంది–అని మేధావులు, విద్యావేత్తలు, లౌకిక ప్రజాతంత్ర వాదులు హెచ్చరిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ఎన్.సి.ఇ.ఆర్.టి (నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రైనింగ్) పాఠ్యపుస్తకాల లోని ముఖ్యమైన చారిత్రక, సైన్స్ అంశాలను తొలగించి ముద్రించడం దేశవ్యాప్తంగా వివాదాస్పదంగా మారింది. ఎన్.సి.ఇ.ఆర్.టి పాఠశాల విద్యార్థులకు సిలబస్‌ను రూపొందించి పాఠ్య పుస్తకాలను ముద్రిస్తుంది. దేశంలో 24 వేల పాఠశాలలు ఈ పాఠ్య పుస్తకాలను బోధిస్తున్నాయి. లక్షల మంది విద్యార్థులు వీటిని చదువుతున్నారు. 14 రాష్ట్రాలలో 19 స్కూల్ బోర్డులు కూడా ఎన్.సి.ఇ.ఆర్.టి సిలబస్‌ను బోధిస్తున్నాయి. కోవిడ్ సందర్భంగా విద్యార్థులపై భారం తగ్గించాలనే నెపంతో తాత్కాలికంగా తొలగించిన కొన్ని అంశాలను సిలబస్ రేషనలైజేషన్ పేరుతో శాశ్వతంగా తొలగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. కొత్త విషయాలను, వర్తమాన అంశాలను, నూతన ఆవిష్కరణలను సిలబస్‌లో చేర్చడం కోసం మార్పులు, చేర్పులు చేయడం సహజమైన విషయం. కానీ కేంద్ర ప్రభుత్వం...తమకు, తమను నడిపించే మాతృ సంస్థ భావజాలానికి అడ్డంకింగా ఉన్న వాటిని తొలగించడమే వివాదానికి కారణమైంది. సిలబస్ రేషనలైజేషన్ పేరుతో తొమ్మిదవ తరగతి, పదవ తరగతి సైన్స్ పాఠ్య పుస్తకాల నుండి డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని, రసాయన శాస్త్రంలో అతి ముఖ్యమైన అంశంగా భావిస్తున్న పిరియాడికల్ టేబుల్ (ఆవర్తన పట్టిక) కూడా తొలగించారు. 12వ తరగతి పాఠ్య పుస్తకం నుండి ముఖ్యమైన చారిత్రక అంశాలు మొఘలుల పరిపాలన, గాంధీజీ హత్య, 2002 గుజరాత్ అల్లర్లు, 11వ తరగతిలో లైఫ్ ఆన్ ఎర్త్, 12వ తరగతి రాజనీతి శాస్త్రం లోని ప్రజా ఉద్యమాలు, థీమ్స్ ఇన్ ఇండియన్ హిస్టరీ లోని అండర్‌స్టాండింగ్ పార్టిషన్ అనే పాఠం, ది స్టోరీ ఆఫ్ ఇండియన్ డెమోక్రసీ వంటి అంశాలతో పాటు అనేక అంశాలను తొలగించారు. తొలగించిన అంశాలను పరిశీలిస్తే...శాస్త్రీయ ఆలోచనలను పెంపొందింపజేసే సైన్స్, చారిత్రక అంశాలను మార్చడం ద్వారా భావితరాల ఆలోచనా విధానాన్ని తమ సిద్ధాంతానికి అనుగుణంగా మార్చడమే లక్ష్యంగా ఈ సిలబస్ తొలగింపులు సాగాయనే అనుమానాలు వస్తున్నాయి. ఈ భూమి మీద జీవి పుట్టుక గురించి, మానవుని పరిణామ క్రమం గురించి శాస్త్రీయంగా వివరించే ఏకైక సిద్ధాంతం, ఈ ప్రపంచంలో అత్యధిక మంది శాస్త్రవేత్తలు ఆమోదించే సిద్ధాంతం డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం. జీవ పరిణామ సిద్ధాంతం అనేది బయాలజీలో ఒక విభాగంగానే కాకుండా మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి అతి ముఖ్యమైనది. విద్యార్థులు ఈ జీవ పరిణామ సిద్ధాంతం గురించి, డార్విన్ గురించి తెలుసుకోకుండా పాఠశాల విద్యను పూర్తి చేయడమంటే జీవి పుట్టుక గురించి పురాణాలు, మత గ్రంథాలలో తెలియజేసే అశాస్త్రీయ అంశాలతో వారి మెదళ్లను నింపేందుకే. ఇది భవిష్యత్తు తరాలు శాస్త్రీయ ఆలోచనల వైపు వెళ్లకుండా చేసే పెద్ద కుట్రలో భాగంగానే జరుగుతుందా? 2018లో మానవ వనరుల శాఖ మంత్రి "డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం పూర్తిగా తప్పు. మనిషి భూమి మీద పుట్టినప్పటి నుండి మనిషిగానే ఉన్నాడు. కోతి నుండి మనిషిగా మారడం అనేది ఎవరూ చూడలేదు. అందువలన దీన్ని కరిక్యులం నుండి తొలగించాలి" అని పార్లమెంటు సాక్షిగా మాట్లాడారు. ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్...ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ లోనే డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం కంటే దశావతార సిద్ధాంతం గొప్పదని మాట్లాడారు. అదేవిధంగా కోవిడ్ సమయంలో ఆవు పేడ, ఆవు మూత్రం కోవిడ్‌ని తగ్గిస్తాయని అనేక మంది బిజెపి ఎంపీలు అశాస్త్రీయ అంశాలను ప్రచారం చేయడం చూశాం. కానీ సైన్స్ ద్వారా కనిపెట్టిన వ్యాక్సిన్ మాత్రమే మానవ సమాజాన్ని కాపాడగలిగింది. నేడు మానవుడు తన జ్ఞానంతో, శ్రమతో కనిపెట్టిన అనేక నూతన ఆవిష్కరణలను పురాణాల కాలంలో ఉన్నాయని ప్రచారం చేస్తున్న నేటి పాలకులు వాటిని చిన్నారుల మెదళ్ళలోకి ఎక్కించేందుకు అనువుగా పాఠ్యపుస్తకాల లోని శాస్త్రీయ అంశాలను కూడా తొలగించే కుట్ర చేస్తున్నది. మరోవైపు చరిత్రలో తమ భావజాలానికి వ్యతిరేకంగా ఉన్న అనేక అంశాలను మార్చే ప్రయత్నం తీవ్రతరం చేసింది. పాలకులు మారుతుంటారు కానీ చరిత్ర మారదు. మొఘలుల చరిత్రను పాఠ్యపుస్తకాల నుంచి తొలగించినప్పటికీ తాజ్‌మహల్, ఫతేపూర్ సిక్రీ వంటి అనేక చారిత్రక కట్టడాలు, నిర్మాణాలు, మొఘలుల కాలం నాటి సాంస్కృతిక గుర్తులు ఈ దేశంలో విస్తరించి ఉన్నాయి. వాటిని ఎవరూ మార్చలేరు కదా? చరిత్రకు సంబంధించిన కొన్ని ప్రత్యేక అంశాలను తొలగించడం రెండు రకాల పౌరులను తయారు చేస్తుంది. అదే విధంగా సమాజంలోని చీలికలకు దారి తీస్తుంది–అని మేధావులు, విద్యావేత్తలు, లౌకిక ప్రజాతంత్ర వాదులు హెచ్చరిస్తున్నారు. గాంధీజీ హత్యకు ప్రధాన కారణం మతోన్మాదం. హిందూ ముస్లింల ఐక్యత కోసం తన చివరి శ్వాస వరకు పోరాడిన గాంధీజీని ఆర్ఎస్ఎస్ మతోన్మాదంతో ప్రభావితమైన గాడ్సే కాల్చి చంపాడు. ప్రధాన ముద్దాయి అయిన ఆర్ఎస్ఎస్‌ని ప్రభుత్వం 1948లో నిషేధించింది. ఈ అంశాలను తొలగించడం ద్వారా...నేటి ప్రభుత్వం, దాన్ని నడిపిస్తున్న ఆర్ఎస్ఎస్...నాటి తమ విద్రోహ చరిత్రను, రక్తపు మరకలను వదిలించుకోవాలని చూస్తున్నాయి. భారతదేశ విభజన పాఠ్యాంశాన్ని తొలగించడం కూడా దీనిలో భాగంగానే చూడాలి. గోద్రా ఘటన అనంతరం నరేంద్ర మోడీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2002 గుజరాత్ అల్లర్లలో 2000 పైగా ముస్లింలు ఊచకోతకు గురికావడం ఇంకా దేశం మరిచిపోలేదు. ఈ మధ్యకాలంలోనే బిబిసి డాక్యుమెంటరీ కూడా ప్రచురించింది. దానిని నేటి ప్రభుత్వం బ్యాన్ చేసింది. ఇప్పుడు పాఠ్య పుస్తకాల నుండి దానిని తొలగించింది. చివరికి భారతదేశ ప్రజాస్వామ్యం వంటి పదాలను కూడా తొలగించింది. రాచరికానికి చిహ్నంగా భావిస్తున్న రాజదండాన్ని ప్రజాస్వామ్యానికి ప్రతీక ఆయన పార్లమెంట్ నందు ప్రతిష్టించడం దీనికి కొనసాగింపుగానే భావించాలి. గతంతో ప్రారంభించి, వర్తమానాన్ని తయారుచేసి, భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసేదే చరిత్ర. మానవుని చర్యలు, వాటి వెనకున్న ఆలోచనలను తెలుపుతుంది చరిత్ర. విద్యార్థులకు చరిత్ర గతంలో ఏం జరిగిందనే అవగాహన కల్పిస్తుంది. వారి ఆలోచనా విధానానికి, వారి సొంత భావనలకు ఒక కొత్త రూపాన్ని ఇస్తుంది. సమాజంలో అశాస్త్రీయ అంశాలను పెంపొందించడం, చరిత్ర వక్రీకరణల ద్వారా సమాజంలో విభజనను తీసుకురావడం అనేది ఆ సమాజం అభివృద్ధికి తీవ్ర ఆటంకంగా మారుతుంది. అందువలన నేటి పాలకులు సిలబస్‌లో తీసుకు వస్తున్న మార్పులను...పౌర సమాజం, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు, శాస్త్రవేత్తలు, అభ్యుదయ వాదులు వ్యతిరేకించి ...శాస్త్రీయ భావాలను, వాస్తవ చరిత్రను భావితరాలకు అందించటమే నేటి కర్తవ్యం.

# రాజ్యాధికారం బానిసత్వంతో రాదు

బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ప్రారంభించిన బి.సీ. కుల గణన ఇండియా కూటమికి ప్రధాన ఎజెండాగా ఉంది. దేశంలో సామాజిక న్యాయం సంపూర్ణంగా జరగాలంటే కులాల వారీగా జనాభా లెక్కలు సేకరించాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సి.డబ్ల్యూ.సి. తీర్మానించడం ఒక చారిత్రకమైన మలుపు. అంతేగాక రాహుల్ గాంధీ ఇప్పుడు మా ముఖ్యమంత్రులలో బీ.సీ.లే ఎక్కువ ఉన్నారని ప్రకటించాడు. కర్ణాటకలో సిద్ధరామయ్య, రాజస్థాన్‌లో అశోక్ గెహ్లాట్, చత్తీస్‌ఘడ్‌కి భూపేష్ భవేల్, హిమాచల్ ప్రదేశ్‌కు సుఖ్వీందర్ సుక్కు నలుగురు బలహీన వర్గాలకు సంబంధించిన వారేనని, అంతేగాక వీరితో కలిసి ఆయన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడటం సామాజిక న్యాయ దిశగా ప్రయాణంగా కనిపిస్తుంది. ఈ సందర్భంగా ఐదు ముఖ్యమైన రాష్ట్రాల్లో ఎన్నికల జరగటం ఒక సందర్భం. మధ్యప్రదేశ్, రాజస్థాన్, మిజోరం, తెలంగాణ వంటి కొన్ని ముఖ్యమైన రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఐదు రాష్ట్రాల్లో దగ్గర దగ్గర 16.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 8.2 కోట్ల మంది పురుషులు. 7.8 కోట్ల మంది మహిళలు. అత్యధికంగా మధ్యప్రదేశ్లో 5.6 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. మొత్తం ఓటర్లలో దళిత బహుజన మైనార్టీలే 85%. అయితే అభ్యర్థులుగా నిలబడుతున్న వారు మాత్రం మెజార్టీ వర్గం అగ్రకులాలుగా ఉన్నారు. డబ్బును, మద్యాన్ని నియంత్రించడానికి ఈ నాలుగు రాష్ట్రాల్లో 970 చెక్‌పోస్టులు పెట్టామని చెబుతున్నారు. నిజానికి ఎన్నికలు మొత్తం మద్యం, మాఫియా, డబ్బు పంపిణీలో మునిగిపోయి వుందని అందరికి తెలుసు. ఎన్నికల బరిలో కోటీశ్వరులు, ధనవంతులు, మత్తు మందుల మాఫియాలు, నల్లధనం కుబేరులు, అవినీతి సామ్రాట్‌లు, కల్తీ వ్యాపారులు, విద్యా వ్యాపారులు దేశాన్నే, ప్రపంచాన్నే ముంచగలిగిన అవినీతిపరులు. నీతి, నిజాయితిలేని, వ్యక్తిత్వం లేని, సామాజిక న్యాయ, ధర్మం లేని, జీవితానికి ఒక క్రమం లేని వారు ఎక్కువమంది నిలబడుతున్నారు. ఇకపోతే హత్యలు చేసి మాఫీ చేసేవారు, స్త్రీల మీద అఘాయిత్యం చేసి కేసుల్లో ఉన్నవారు ఎన్నికల్లో భారీగా ఉన్నారు. ఈ దృగ్గుణాలకి పార్టీల భేదం లేదు. అందులో ఉన్నవారు ఇందులో ఉంటారు. ఆ పార్టీలో ఉన్నవారు టికెట్ లేకపోతే రెండో రోజే జంప్ అవుతారు. ఎక్కువ మందికి రాజనీతి లేదు. రాజ్యాధికారాన్ని ఒక దోపిడిగా భావించారు. కొన్ని ప్రాజెక్టుని అయితే దశాబ్దాలుగా కట్టి ప్రాజెక్ట్ పూర్తికాకుండా ఆ డబ్బును పార్టీ పరం చేస్తారు. సామాజిక న్యాయానికి దూరంగా బ్రతుకుతున్న పార్టీలు ఇవన్నీ, ఇంతకుముందు ఇచ్చిన మానిఫెస్టోనే మరలా క్రొత్తగా వాటినే ప్రకటిస్తారు. అందుకే అంబేద్కర్ రాజ్యాంగాన్ని పూర్తి చేసిన తరువాత చేసిన ప్రకటన చాలా విలువైనది. జనవరి 26, 1950 నుంచి వైరుధ్యాల జీవితంలోకి మనం అడుగు పెడుతున్నాం. రాజకీయాల్లో సమానత్వం, ఆర్థిక, సాంఘిక జీవితాల్లో అసమానత్వం. ఈ వైరుధ్యాలను తొలగించకపోతే అసమానత్వంతో బాధపడుతున్న ప్రజలు ఈ రాజకీయ ప్రజాస్వామ్య వ్యవస్థను పేల్చివేస్తారు అని హెచ్చరించారు. ఇది చాలా వాస్తవమైన ప్రకటన. రాజ్యాంగం ఇచ్చిన హక్కును గౌరవించలేని అంధత్వం సోకాల్డ్ రాజకీయ నాయకుల్ని వెంటాడుతుంది. మొత్తంగా భారతదేశ వ్యాప్తంగా మనం చూసినప్పుడు సామాజిక అసమానత్వం పునాదులు కూల్చబడాలంటే ఎదుగుతున్న వాణ్ణి గౌరవించి అభిమానించే మానసిక పరిపక్వత పెరగడమే ముఖ్యం. దీనికి కులం అడ్డువస్తుంది. చారిత్రక అవగాహనలేకపోవడం కూడా దీనికి కారణం. అంబేద్కర్ తన రాజకీయ ప్రజాస్వామ్యంలో భారతదేశానికి బ్రాహ్మణవాదం, పెట్టుబడిదారి వాదాలను శత్రువులుగా ప్రకటించాడు. బ్రాహ్మణవాదం అంటే ఇది బ్రాహ్మణులకు పరిమితమైంది కాదు. నా కులమే అన్ని కులాల కంటే అధికమైందనే భావం, ఆ కుల భావంతో ఇతరులను కించపరచడం రెండవది. నేను, నా కుటుంబం, నా కులం మాత్రమే ఆర్థికంగా పైకిరావాలని ఆలోచించడం. కులాన్ని, కుటుంబాన్ని దాటలేనివాడు రాజనీతిజ్ఞుడు కాలేడు. డా॥బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు ఆనాటి నుండి ఈనాటి వరకు సమకాలీనంగానే ఉండడానికి కారణం సమాజంలో మార్పు చాలా ఆలస్యంగా జరుగుతుంది. నిజానికి కాంగ్రెస్ పార్టీ కూడా బి.సి.లకు మొదటి నుండి అన్యాయం చేస్తూనే వచ్చింది. కాకా కాలేల్కర్ కమీషన్‌ను తొక్కిపెట్టింది. మండల కమీషన్‌ను తొక్కి పెట్టింది. మండల్ కమీషన్ నివేదికలో బి.సి.లకు ఎన్నో సంస్కరణలు చేయబడ్డాయి. ఇకపోతే 1951లో రాజ్యాంగంలో 15(4), 16(4) క్లాజులను పొందుపరచి రాజ్యాంగ




పరంగా బి.సి. రిజర్వేషన్లకు వున్న అడ్డంకి తొలగించబడింది. అక్కడి నుండి 1978 వరకు పరిపాలనలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం బి.సి.లకు తమ రాజకీయ చదరంగంలో పావులుగా వాడుకున్నదే తప్ప వారి సంక్షేమానికి ఇసుమంత సౌలభ్యాన్ని కూడా కలిగించలేదు. 20-12-1978న అప్పటి జనతాపార్టీ ప్రధానమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ పార్లమెంటులో చేసిన ప్రకటన మేరకు మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ బి.పి.మండల్ అధ్యక్షతన వెనుకబడిన తరగతుల కమీషన్ నియమింపబడింది. ఆ కమీషన్‌లో 1. శ్రీ ఆర్.ఆర్.బోలె (యం.పి) 2. శ్రీ దివాన్ మోహన్ లాల్, 3. శ్రీ దీనబంధు సాహు, 4. శ్రీ కె. సుబ్రహ్మణ్యం, 5. శ్రీ యన్.యన్. గిల్ సభ్యులుగా వున్నారు. ఈ కమీషన్ మొత్తం 40 సిఫార్సులను చేసింది. అందులో ప్రధానమైనవి.

సాంఘికంగా విద్యా విషయకంగా వెనుకబాటుతనం మరియు ఆర్థిక పేదరికం అనేవి అంగవైకల్యం పొందిన కుల వ్యవస్థ యొక్క రెండు ప్రత్యక్ష ఫలితాలు. వీటిని తొలగించడానికి తీవ్రమైన పరిపాలనా మార్పులు అవసరం.


రిజర్వేషన్లు వుండడం వలన అర్హత, యోగ్యత ఏమీ దెబ్బతినవు, జనాభాలో 52 శాతం వున్న వీరికి ఆ జనాభాకు తగిన రిజర్వేషన్లు విద్యా ప్రభుత్వోద్యోగాల్లోను వుండాలి.

ఉద్యోగ నియామకాలలో ప్రత్యక్షంగా భర్తీ చేసుకొనేటప్పుడు అభ్యర్థుల వయస్సు యస్.టి., యస్.సి.ల అభ్యర్థులవలె పొడిగించాలి.

ఆయా కులాల్లోని అభ్యర్థులు దొరకనపుడు ఖాళీలను మూడు సంవత్సరాల వరకు అలాగే అట్టి పెట్టాలి.

మిగులు భూములు పంపిణీ బి.సి.లకు కూడా జరపాలి.

బి.సి. కులాలు 3743 గా తేల్చబడినవి. మండల్ కమీషన్ రిపోర్ట్స్ అమలు జరపకపోవడం వల్లే ఆనాడు కాంగ్రెస్‌కు బి.సి.లు దూరమయ్యారు. ఆ తరువాత జనతా పార్టీ ఏర్పడిన తరువాత మండల్ కమీషన్ రిపోర్ట్‌లోని కొన్ని అంశాలు అమలు జరుపడం అనే అంశం గురించే ఆర్.ఎస్.ఎస్. విశ్వహిందూ పరిషత్ జన సంఘ్ బయటకు వచ్చి భారతీయ జనతా పార్టీగా రూపొందింది. వి.పి.సింగ్ లండన్‌లో బి.జె.పి. కాంగ్రెస్ రెండూ బి.సి.ల రిజర్వేషన్‌ల విషయంలో ఒకటిగానే ఉన్నాయని ఈ వ్యాసకర్తతో స్వయంగా చెప్పారు. ఇప్పుడు రాహుల గాంధీ ప్రకటనలో మండల్ కమీషన్ ప్రస్తావన రాలేదు. బి.జే.పి., బి.సి.లంతా హిందువులే అని ప్రకటిస్తుంది. డా॥ బి.ఆర్.అంబేద్కర్ తన శూద్రులెవరు?లో శూద్రులను, క్షత్రియత్వం నుండి క్రిందకి నెట్టి బానిసలుగా మార్చారని చెప్పారు. అంతేకాదు బ్రాహ్మణిక శాసన కర్తలు శూద్రులకు వ్యతిరేకంగా చేసిన శాసనాలు అలా ఉన్నాయి. వాటి సారాంశాన్ని అంబేద్కర్ పేర్కొన్నారు. సాంఘిక వ్యవస్థలో శూద్రుడు కట్ట కడపటి స్థానం తీసుకోవాల్సి ఉంది, శూద్రుడు అపవిత్రుడు కాబట్టి అతడు చూస్తూ, వింటూ ఉండగా ఏ పుణ్యకర్మా ఆచరించకూడదు, ఇతర వర్ణాల వారితో పాటుగా శూద్రుణ్ణి గౌరవించాల్సిన పనిలేదు, శూద్రుని ప్రాణానికి విలువలేదు. ఎవరైనా ఎట్టి నష్ట పరిహారం చెల్లించ నక్కరలేకుండా శూద్రుణ్ణి చంపివేయవచ్చు. మహా అయితే బ్రాహ్మణ క్షత్రియ వైశ్యుల విషయంలో కన్నా ఏదో కొద్దిపాటి మొత్తం చెల్లించాల్సి ఉంటుంది. శూద్రుడు జ్ఞానం సంపాదించకూడదు. అతనికి విద్యాదానం పాపము, నేరమూను, శూద్రుడు ఆస్తి సంపాదించకూడదు. బ్రాహ్మణుడు తనకు ఇష్టం వచ్చినప్పుడు ఆ ఆస్తిని తీసేసుకోవచ్చు, శూద్రుడు రాజోద్యోగం చేయజాలడు, ఉన్నత వర్గాల వారికి సేవ చేయడమే శూద్రుని విధి, ముక్తిమార్గం, ఉన్నత వర్గాల వారు శూద్రులను వర్ణాంతర వివాహం చేసుకోకూడదు. అయితే శూద్ర స్త్రీని ఉంపుడుగత్తెగా పెట్టుకోవచ్చు. శూద్రుడు ఉన్నత వర్గాలకు చెందిన స్త్రీని ముట్టుకొంటే తీవ్ర శిక్షార్హుడవుతాడు, శూద్రుడు దాస్యంలో పుట్టాడు అతడిని సర్వదా దాసునిగానే ఉంచాలి. (శూద్రులెవరు అనే గ్రంథంలో అంబేద్కర్ శూద్రులను ఎలా బానిసలుగా చేసిందో ఈ వైదిక సమాజం వేదాలు, బ్రాహ్మణాలు, ధర్మశాస్త్రాల ఆధారంగా నిరూపించారు. ఇవే భావాలు ఇప్పటికి ఆర్.ఎస్.ఎస్. విశ్వహిందూ పరిషత్, బి.జె.పి.కి ఉన్నాయి. నిజానికి అంబేద్కర్ దళితుల కోసమే కాదు, బహుజనుల కోసం, మైనార్టీల కోసం ఎంతో చేశాడు. కానీ బి.సి.లు ఏ బానిసత్వాన్ని అయితే వైదిక, బ్రాహ్మణవాదం, హిందూ వాదం వారిపై రుద్దిందో అదే హిందూ ఆచారాలని ఆచరించడం ఆశ్చర్యాన్ని కొలిపే విషయం. నిజానికి సామాజిక, రాజకీయ బానిసత్వం అనే బావజాలం కట్టు బానిసలుగా చేస్తుంది. శూద్రులను బానిసత్వం నుండి విముక్తి చేయడం కోసం, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో తీవ్రంగా కృషి చేశారు. జ్యోతిబా పూలే, బ్రాహ్మణులు శతాబ్దాలుగా శూద్రులకు నూరిపోసిన మూఢనమ్మకాలు సర్పబంధాలవలె వారిని కట్టిపడేశాయి. వారు వాటిని విచారించడం రాజకీయంగా ఆర్థికంగా వారిని పైకి తేవటం, ప్రభుత్వ కర్తవ్యం. బ్రాహ్మణుల గురించి ప్రభుత్వం అంత బాధ్యత వహించనవసరం లేదు. వారు అన్ని రంగాలలోనూ ముందున్నారు. ప్రభుత్వం చూడవలసింది శూద్రులనే. శూద్రుల మనస్సు హృదయమూ సంతోషపడినట్లయితే ముందు ముందు బ్రిటీష్ ప్రభుత్వం వారి విధేయత గురించి ఆలోచించవలసిన అవసరమే రాదు" అంటూ జోతిబా ఎంతో చెప్పాడు. జోతిబా పూలే ఉద్యమం 1840 నుండి 1880 వరకు బలంగా సాగింది. ఆయన సత్య శోధక్ సమాజాన్ని స్థాపించి శూద్రుల్లోనూ, దళితుల్లోనూ ఉత్తేజకరమైనటువంటి మార్పులు తీసుకువచ్చాడు. ఆనాటి నుండి ఈనాటి వరకు శూద్రుల్లోని భూస్వామ్య కులాలు ఓబిసిల నుండి విడిపోయాక బ్రాహ్మణవాదులు, భూస్వామ్య కులాలు కలసి ఓబిసిలను దళితులను అణుస్తూ వచ్చారు. నిజానికి 1870 దశకంలోనే జోతిబా ఆయన శ్రీమతి ఈ నిమ్న జాతుల పాఠశాలల కోసం సుమారు పది సంవత్సరాల పాటు కృషి చేశారు. అవి స్థిరపడ్డాయనుకొన్న తర్వాతనే వాటి నుంచి ఇతర సాంఘిక, సేవా కార్యక్రమాలవైపు దృష్టి మళ్ళించారు. అయితే విదేశీయుల ఆదరణ తగ్గటం, స్థానికులు వాటిపై తగినంత శ్రద్ధ చూపకపోవటం వంటి కారణాల వల్ల అవి ప్రత్యేకంగా నిలబడలేకపోయాయి. ప్రభుత్వ గ్రాంటు నిలిపివేసి వీటిని 1847లో లోకల్ ఫండ్ కమిటీకి, 1894లో ప్రభుత్వానికి అప్పగించారు. చివరకు ఇవి పురా మునిసిపాలిటి పాఠశాలలలో చేరిపోయాయి. జోతిబా ప్రారంభించిన బాలికా పాఠశాలలు 1869 వరకు ప్రత్యేకంగా ప్రభుత్వ గ్రాంటుతో నడిచాయి. తర్వాత అవి కూడా మునిసిపాలిటీ పరమయ్యాయి. నిజానికి దళితులని, శూద్రులని ఎప్పటికప్పుడు నూత్నమైన నినాదాలతో అగ్రకుల పార్టీలు మోసం చేస్తూనే వస్తున్నారు. అంబేద్కర్, మహాత్మపూలే, పెరియార్ రామస్వామి నాయకర్, సామాజిక, సాంస్కృతిక రాజకీయ విముక్తి కోసం బాటలు వేస్తూనే వచ్చారు. కానీ దళిత బహుజనులు, మైనార్టీలు మత భావాల ఊబిలో కూరుకుపోయాయి. రాజ్యాధికారాన్ని అగ్రవర్ణ పార్టీల మీద ఆధారపడి పొందాలనే భావనలోనే ఇంకా ఉన్నారు. ఇండియా కూటమి ఒక దళితుడిని ప్రధానమంత్రిగా ప్రకటించే స్థాయిలో ఎందుకు లేదు. బి.జె.పి. శాస్త్ర జ్ఞానాన్ని అడ్డుకుంటూ లౌకిక భావజాలాన్ని తుడిచివేస్తూ, దళితులపై దారుణమైన దాడులు చేస్తూ గిరిజనుల ఆవాసాల మీద మారణకాండలు నిర్వహిస్తూ, నిరంతరం రాజ్యాంగ సూత్రాలను ధ్వంసం చేయాలనే ఆలోచనతో ముందుకెళ్తున్న బి.జె.పి.ని కొన్ని ప్రయోజనాలను ఆశించో, కొన్ని ఆచారాలకు లోబడో, మళ్ళీ మళ్ళీ అదే పార్టీని, అదే నాయకుల్ని ఎన్నుకుంటూ వారి గంభీరమైన ఉపన్యాసాలకు మైమరచిపోయి వారికి సామాజిక, రాజకీయ, బానిసత్వం చేస్తూనే వస్తున్నారు. అంబేద్కర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్షలాది మంది అంటరానివారు, కోట్లాది మంది గిరిజనులు రాజ్యాధికారానికి నోచుకోకుండా పోవడానికి కారణం రాజకీయాల్లో ఉన్న వర్ణతత్వమే అని చెప్పారు. బ్రాహ్మణులు తమ వర్ణం ద్వారా సంఖ్య తక్కువైనా రాజ్యాధికారంలో ప్రధాన పాత్ర వహించారు. నిజానికి అప్పటికి, ఇప్పటికి డా॥బి.ఆర్.అంబేద్కర్ మార్గంలోనే దళితుల విముక్తి ఆధారపడి ఉందనేది ముఖ్యంగా దళిత, బహుజనులు గమనించినప్పుడే మత, కుల భావాలకు అతీతంగా కుల నిర్మూలనా భావంతో సమ సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. మహాత్మపూలే, అంబేద్కర్ భావజాలం మార్గంలోనే దళిత బహుజనులకు సామాజిక రాజకీయ విముక్తి. వారి మార్గంలోనే నడుద్దాం.



డాక్టర్ కత్తి పద్మారావు.

## టిడిపి అధినేత చంద్రబాబు క్షేమం కోరుతూ నిత్యం హెూమాలు



చీరాల, అక్టోబర్ 24, ప్రజాపాలన : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ను నిరసిస్తూ, ఆయన త్వరగా అక్రమ కేసుల నుండి బయటకు రావాలని, వెదుళ్ళపల్లి కనక దుర్గ అమ్మవారి దేవస్థానం నందు, దేవీ నవ రా త్రులను పురస్కరించుకొని, అక్టోబర్ 15 నుండి 24 వరకు, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన్ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు చివుకుల దుర్గాప్ర సాద్ శాస్త్రి ఆధ్వర్యంలో, ప్రతి నిత్యం హెూమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 25వ తేదీన మహా పూర్ణాహుతి కార్యక్రమం జరుగుతుందని, మహా పూర్ణాహుతి కార్యక్రమానికి, బాపట్ల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వేగేశన నరేంద్రవర్మ హాజరవుతారని, కావున ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొనాలని, వెదుళ్ళపల్లి కనకదుర్గ అమ్మవారి దేవస్థానఅర్చకులు చివుకుల దుర్గాప్రసాద్ శాస్త్రి, వంశీ వల్లభ శర్మ లు కోరారు.

## పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: వై సీపీ సీనియర్ నాయకులు ఒమ్మి రఘురామ్ పలు ప్రారంభోత్సవ శుభ కార్యక్రమాల్లోను, అన్న సంతర్పణ కార్యక్రమం లోను పాల్గొన్నారు. జగ్గంపేట గ్రామంలో నెహ్రూ కాలనీలో సతీష్ కుమార్ ఫాస్టర్ గారి యేసయ్య ప్రార్ధనా మందిరం నూతన బిల్డింగ్ ప్రారంభ కార్యక్రమంలోను, స్థానిక అంబేద్కర్ నగర్ వాస్తవ్యులు సింగిర్ల అప్పారావు గారి పెద్ద కుమారుడు సింగిర్ల పెద్ద నూతనంగా బులెట్ బైక్ మెకానిక్ షాప్ ప్రారంభోత్సవం లోనూ, జగ్గంపేట గోకవరం రోడ్ లో వెంకటనాగ స్కూల్ ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సత్య సాఫ్ట్వేర్ సొల్యూషన్ ఐ టి కంపెనీ ప్రారంభోత్సవం లోను, గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామము లో దసరా పురస్కరించుకొని భక్తులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలోను వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం అసెంబ్లీ పార్టీ పరిశీలకులు, కాకినాడ జిల్లా జె సి యస్ కో ఆర్డినేటర్ డా.ఒమ్మి రఘురామ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గొల్లపల్లి శ్రీను, చెరుకూరి జయరాజు, సేవాదళ్ మండల కన్వీనర్ కిలపర్తి వీరబాబు, వైసీపీ నాయకులు నీలపల్లి అప్పారావు, దత్తి శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు

## ఓట్ల అవకతవకలపై కదిలిన ఎన్నికల సంఘం

**కోర్టును ఆశ్రయించిన పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి**
**కోర్టు ఆగ్రహంతో కదిలిన ఎన్నికల సంఘం**
**ఎట్టకేలకు విచారణ ప్రారంభించిన యంత్రాంగం**
**పాలక పార్టీకి కొమ్ముకాసిన పోలీసులపై చర్యలు**
**అధికార పార్టీకి అనుకూలం గా వ్యవహరించిన అధికారుల్లో వణుకు**
**సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేసే వరకు వదిలే ప్రసక్తే లేదంటున్న ప్రతిపక్షం**



పర్చూరు, అక్టోబర్ 24, ప్రజాపాలన : ఓటరు సవరణలో అవకతవకలపై, ఎన్నికల సంఘం ఎట్టకేలకు కదిలింది. అధికార పార్టీకి అనుకూలం గా వ్యవహరిస్తూ, బల్క్ లో వేల దరఖాస్తులు చేసి, అర్హులైన తెలుగుదేశంపార్టీ సానుభూతి పరులైన ఓటర్లను, తొలగించేందుకు జరిగిన కుట్ర లకు అడ్డు కట్ట వేసింది. రాజకీయ పలుకుబడితో, అధికార దర్పాన్ని వినియోగించి, ప్రతిపక్ష ఓట్లను తొలగించేందుకు, అధికార దుర్వినియో గానికి పాల్పడ్డారు. అధికార బలంతో, ప్రభుత్వ యంత్రాంగాన్ని ఒత్తిడికి గురి చేస్తూ, బెదిరింపులకు పాల్పడుతూ, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లను తొలగించేందుకు కుట్రలకు తెరలేపారు. పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా,14వేల ఓట్లను తొలగించేందుకు గుంప గుత్తగా 189మంది వ్యక్తులతో, ఆన్లైన్లో దరఖాస్తులు చేశారు. ఈ వ్యవహారంపై తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పార్టీ శ్రేణులను అప్రమత్తం చేశారు. అలాగే అధికార పార్టీకి చెందిన ఓ నేత, తన అధికారమదాన్ని వినియో గించి, పోలీస్అధికారులతో బిఎల్ఓలపై ఒత్తిడి చేసి, ఓట్లు తొలగించేందుకు ప్రణాళికలు చేశారు. ఇది పసిగట్టిన ఎమ్మెల్యే ఏలూరి వారి కుట్ర ను తిప్పి కొట్టేందుకు వ్యూహం పన్నారు. అర్హులైన ఒక్క ఓటును తొలగించేందుకు వీలు లేదంటూ, ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించి, నిబంధన లకు విరుద్ధంగా ఓట్లను తొలగించేందుకు, వినియోగించిన సిమ్ కార్డు రాకెట్ ఉదంతాన్ని, ఎన్నికల విధుల్లో లేని పోలీసులు, ఓట్లు తొలగిం చేందుకు చేసిన కుట్రలను,సాక్షాధారాలతో సహా, ఎన్నికల సంఘానికి అందజేశారు. ప్రతి క్షణం కార్యకర్తలు, నాయకులకు దిశానిర్దేశం చేస్తూ, పలు మార్లు కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేశారు. అధినేత చంద్రబాబు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడులతో సంప్రదింపు లు జరుపుతూ,రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నాయకులను అప్రమత్తం చేశారు.ఎన్నికల సంఘంనుంచి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో, హైకోర్టు ను ఆశ్రయించారు.హైకోర్టు ఆదేశాలతో ఎన్నికల అధికారులు, జిల్లా అధికార యంత్రాంగం కదిలి, ఫారం 7 దరఖాస్తుల పై విచారణ చేపట్టి, నామమాత్రంగా 17మందిపై కేసులు నమోదు చేశారు. ఎన్నికల సంఘం, అధికార యంత్రాంగం తీరును ఎండగడుతూ, పలుమార్లు పత్రికా సమావేశాలు నిర్వహించి, అధికార పార్టీ కుట్రలను ఎమ్మెల్యే ఏలూరి బహిర్గతం చేశారు. దీంతో ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లకు, ఓట్ల అవక తవకలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, అధికార పార్టీకి కొమ్ము కాసిన అధికారులపై విచారణ చేయాలని, చర్యలకు పూనుకోవాలని ఆదేశిం చింది. ఎట్టకేలకు ఐజి పాలరాజు అధికార పార్టీకి కొమ్ముకాసి, బిఎల్ఓ లపై ఒత్తిడి చేసిన ఒక సీఐ, ముగ్గురు ఎస్ఐలపై నామమాత్రపు చర్య లకు పూనుకుంది. నలుగురు పోలీసు అధికారులను విఆర్ కు పంపింది.

-- అధికారుల్లో మొదలైన వణుకు....


అధికారపార్టీకి కొమ్ము కాసిన పలువురు అధికారుల్లో, ఎన్నికలసంఘం కదలికతో వణుకు మొదలైంది. పట్టువదలని విక్రమార్కుడిలా ఎమ్మెల్యే ఏలూరి అధికార పార్టీ కుట్రలను ఛేదిస్తూ, అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న అధికారుల చిట్టాను, ఎన్నికల సంఘానికి అందజేశారు. అధికార పార్టీకి కొమ్ముకాసిన అధికారులపై, చర్యలు చేపట్టడంతో, మిగతా అధికారులలో భయాందోళన నెలకొంది. అక్రమంగా, అన్యాయంగా, నిబం ధనలను తుంగలో తొక్కి, అర్హులైన ఓట్లను తొలగించే ఏ ఒక్క అధికారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ఎమ్మెల్యే ఏలూరి బహిరంగ ప్రకటన చేయ డంతో, అధికారుల్లో అలజడి మొదలైంది. ఓట్ల సవరణలో అవకతవకలకు పాల్పడిన, అధికారులను నిబంధనల ప్రకారం సస్పెండ్ చేసి, క్రిమి నల్ కేసులు నమోదు చేయాలని,ఎన్నికలవిధుల్లో పాల్గొనకుండా, కఠినచర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం డిమాండ్ చేస్తుంది.

# మన పల్లెకు మన ఏలూరి కి బ్రహ్మరథం

**ఘన స్వాగతం పలికిన రాజుగారిపాలెం**
**శివాలయం రామాలయాల లో ప్రత్యేక పూజలు**
**చర్చిలో ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక ప్రార్థనలు**
**పూర్ణకుంభంతో స్వాగతం పలికిన వేద పండితులు**
**అడుగడుగునా జన"నేతకు" జన నీరాజనం**
**పెద్ద ఎత్తున హాజరైన మహిళలు, చిన్నారులు**
**టిడిపి హయాంలో కట్టిన చెక్ డ్యామ్ ల పరిశీలన**
**ఆనందం వ్యక్తం చేసిన అన్నదాతలు**
**రెండు పంటలు పండిస్తున్నా మని వెల్లడించిన రైతులు**
**కోనసీమను తలపిస్తున్న రాజుగారిపాలెం అంటూ**
**ఎమ్మెల్యే ఏలూరి వ్యాఖ్య**
**ఆప్యాయత అనురాగాలు రాజుగారి పాలెం సొంతం**



పర్చూరు, అక్టోబర్ 24, ప్రజాపాలన : పర్చూరు నియోజక వర్గ పరిధిలోని, రాజు గారి పాలెంలో ప్రజలు, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్ల మెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు బ్రహ్మరథం పెట్టారు. విజయ దశమి పర్వదిన సందర్భంగా, అధికార పార్టీ అరాచక విధ్వంస నియంత పాలనపై ప్రజలను చైతన్యపరి చేందుకు, ప్రజా సమస్యలు తెలుసు కునేందుకు,ప్రభుత్వ కుట్రలను వివరించేందుకు, ఎమ్మెల్యే ఏలూరి తలపెట్టిన, మన పల్లెకు మన ఏలూరి, కార్యక్రమంలో భాగంగా, పర్చూరు ప్రగతి ప్రతిజ్ఞ ప్రజా రక్షణ యాత్రకు ప్రజలు నీరాజనం పలికారు. ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో విజయదశమి ఆయుధ పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీ చండీ పరవేశ్వరి అమ్మవారి ఆశ్రమనిర్మాణ నిర్వాహకులు శర్మ ఆశీర్వచనం చేశారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలోని,ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అక్క డ నుంచి భారీ కాన్వాయ్‌గా, రాజుగారిపాలెం కు చేరుకున్నారు. రాజుగారి పాలెం గ్రామ సరిహద్దుల్లో, నాయకులు, కార్యకర్తలు ఎదురేగి, ఎమ్మెల్యే ఏలూరికి ఘన స్వాగతం పలికారు. పూలమాల,శాలువాతో సత్కరించి, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని శివాలయం, రామాలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించి, పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వృధాగా పోతున్న నీటిని ఒడిసిపట్టి, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో, చిన్నమ్మ వాగుపై నిర్మించిన చెక్ డాంలను పరిశీలించారు. అక్కడ నుంచి పాదయాత్రగా బయలుదేరి, ప్రజలకు అభివాదం చేస్తూ, ఎమ్మెల్యే ఏలూరి మహిళలు, వృద్ధులు, పెద్దలను, ఆప్యాయంగా పలకరిస్తూ, ముందుకు సాగారు. గ్రామంలోని ప్రధాన రహదారులన్నీ తిరుగుతూ, సమస్యలు తెలుసుకుంటూ, ముందుకు సాగారు. అనంతరం అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. అల్లూరి సీతారామరాజు, ఎన్టీ ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, రాజుగారి పాలెం గ్రామం కోనసీమను తలపిస్తుం దన్నారు. అన్నదాతలు రెండు పంటలు పండిస్తూ, ఆనందంగా ఉ ండటం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాం లో, 2014-19 కాలంలో,పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా, వాగులపై 100 చెక్ డ్యామ్‌ల నిర్మాణం చేశామన్నారు. వృధాగా పోతున్న మురు గునీటిని, వరద నీరును ఒడిసి పట్టేందుకు, సుమారు 5 లక్షల రూపాయలు ఖర్చు చేసి, ఈ వాగుపై 5 చెక్ డాంల నిర్మాణం చేపట్టామన్నారు. రైతును సమన్వయంచేసి పటిష్టమైన ప్రణాళికతో నాణ్యమైన నిర్మాణం చేపట్టామన్నారు. ఒక్కో చెక్ డాం పరిధిలో 500 ఎకరాలు సాగు అవు తుందన్నారు. నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో ఉన్నప్పటికీ, చివరి భూములు కావడంతో నీరు రాకున్నా, పంటలు సాగు చేసుకునేందుకు ఎంతగానో ఉ పయోగపడుతున్నాయన్నారు. రాజుగారిపాలెంలో కట్టిన చెక్ డ్యామ్ ల వల్ల, రాజు గారి పాలెం, జొన్నతాళి గ్రామాలలో రైతులు పంటలు సాగు చేస్తున్నారన్నారు. నీటిని వృధాగా పోకుండా, రీసైకిల్ చేసుకోగలుగుతున్నామన్నారు. ఏడాదిలో 365రోజులు భూములన్నీ, కోన సీమలా పచ్చగా పరిడవిల్లుతున్నాయన్నారు. ఐదు లక్షల ఖర్చుతో, 50 కోట్ల పంట రైతులు పండించి ఉంటారన్నారు. ఒక దార్శనికుడుకి ఒక విజనరీ లీడర్‌కి ఏం చేస్తే, ప్రజలకు మంచి జరుగుతుందో, అది చంద్రబాబు నాయుడు విజన్ అన్నారు.పద్ధతి ప్రకారం ప్రణాళిక ప్రకారం, ముందుకు వెళ్లామన్నారు.నీరు చెట్టు వాటర్ షెడ్డు పడటం ద్వారా, వీటి నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. పటిష్టమైన నిర్మాణం చేయడం వల్ల, ఇప్పటివరకు వాడుతున్నా, మరో 10 ఏళ్ల వరకు వీటికి ఢోకాలేదన్నారు. ఈ చెక్ డాముల ద్వారా గ్రౌండ్ వాటర్ పెరిగిందన్నారు.చెక్ డ్యాము లు రైతాంగానికి ఎంతో ఉ పయోగపడ్డాయని, వాటిని పూర్తిస్థాయిలో అన్నదాతలు వినియోగించుకోవడం పట్ల, ఎమ్మెల్యే ఏలూరి ఆనందం వ్యక్తం చేశారు. ముందుచూపు అనుభవం, ఈ రాష్ట్రానికి అవసరం అన్నారు. విధ్వంసం, అరాచకం, దౌర్జన్యంతో, మనుగడ సాగించడం కష్టమ న్నారు. రాష్ట్రంలో కుట్రలకు కాలం చెల్లిందని, భవిష్యత్తు అంతా మంచి జరుగుతుందన్నారు. విజయదశమి రానున్నరోజుల్లో మరిన్ని విజయా లు చేకూర్చాలని ఆకాంక్షించారు. ఆప్యాయత, అనురాగాలు రాజుగారిపాలెం సొంతం అన్నారు. తనను ఎంతగానో ఆదరిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున రావడంతో, రాజుగారిపాలెం గ్రామం కిక్కిరిసి పోయింది. ప్రజలు ఎమ్మెల్యే ఏలూరికి అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. మంగళ హారతులు ఇస్తూ, వీర తిలకం దిద్ది, ఏలూరితో కలిసి అడుగులు ముందుకు వేశారు. విజయదశమి పర్వదినంరోజున ఎమ్మెల్యే ఏలూరి పాదయాత్రతో రాజుగారిపాలెం పులకించిపోయింది.
















## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



నందిగామ అక్టోబర్ 24 ప్రజా పాలన ప్రతినిధి లయ న్స్ క్లబ్ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ చి న్న పుట్టినరోజుసందర్భంగా వికలాంగులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమంచేపట్టారు ముక్కోటి మహా మండ పం వద్ద పేదలకు దుప్పట్లు పంపిణి చేశారు ఈ కార్య క్రమంలో క్లబ్ అధ్యక్షులు డాక్టర్ చిన్న. ఎర్రం రెడ్డి గాం ధీ. తొర్లికొండ సీతారామయ్య. పబ్బతి నరేంద్ర.మారం వెంకట సత్యనారాయణ. నూకవరపు సాంబశివరా వు. గోపు సుబ్రహ్మణ్యం. బొంతు రఘురామిరెడ్డిఆర్. ఎల్ నరసింహారావు. తదితరులు పాల్గొన్నారు.

## ఇన్చార్జి వెంకటేష్ ని పరామర్శించిన బాలినేని ప్రణీత్



చీరాల, అక్టోబర్ 24, ప్రజాపాలన : రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై,మెరుగైన వైద్య సేవల నిమిత్తం, హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ నందు, చికిత్స పొందుతున్న వైఎస్సార్ సిపి చీరాల నియోజక వర్గ ఇంచార్జ్ కరణం వెంకటేష్ ని, మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తనయుడు, వైసిపి యువ నేత బాలినేని ప్రణీత్ రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకో వాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. యువనేత ప్రణీత్ రెడ్డి యే కాకుండా, బి.ఆర్.ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పలువు రు రాజకీయ అతిరథ మహారధులు, వైసిపి చీరాల ఇన్చార్జి వెంకటేష్ ని పరామర్శించారు.

## కవిత్వానికి ఊపిరి కొత్త గొంతులు: ప్రముఖ కవి డాక్టర్ బీరం సుందరరావు




చీరాల, అక్టోబర్ 24, ప్రజాపాలన : సరికొత్త అభి వ్యక్తులతో, సమాజాన్ని, మానవ జీవితాన్ని, సరికొత్తగా ఆవిష్కరిస్తున్న కొత్త గొంతులు, కవి త్వానికి ఊపిరి పోస్తున్నాయని, చీరాలకు చెందిన ప్రముఖ కవి డాక్టర్ బీరం సుందరరావు అన్నారు. అమెరికాలోని సిలికానాంధ్ర యూనివర్సి టీలో, ఆదివారం జరిగిన సాహిత్య సదస్సులో, కవిత్వంలో కొత్త గొంతులు అనే అంశంపై, డాక్టర్ బీరం సుందరరావు ప్రసంగించారు. కవయి త్రి డాక్టర్ కె.గీత అధ్యక్షతన, రెండు రోజులు జరిగిన ఈ సదస్సులో, ఉభయ తెలుగురాష్ట్రాలతో పాటు,అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా,ఇంగ్లాం డ్ తదితర దేశాలనుండి సాహితీవేత్తలు ప్రసంగించారు. కొత్తతరం కవులు రాస్తున్న, కవితల్లోని ప్రత్యేకతలను, వైవిధ్యాన్ని, సుందరరావు సోదా హరణంగా వివరించారు.ఈ సందర్భంగా వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారి తరపున, డాక్టర్ సుందరరావును ఘనంగా సత్కరించారు. సదస్సులో ప్రముఖ సాహితీ వేత్తలు డాక్టర్ కొలకలూరి ఇనాక్, డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, డాక్టర్ వంగూరి చిట్టెన్ రాజు, డాక్టర్ కూచిభట్ల ఆనంద్, డాక్టర్ సి.మృణాళిని, మందపాటి సత్యం, రాయవరపు భాస్కర్, చామర్తి రాజు, నక్షత్రం వేణుగోపాల్, డాక్టర్ నిహారిణి తదితరులు పాల్గొన్నారు.

## ఇన్చార్జి వెంకటేష్ త్వరగా కోలుకోవాలని పోలేరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు




చీరాల, అక్టోబర్ 24, ప్రజాపాలన : రోడ్డు ప్రమాదంలో గాయాల పాలై, చికిత్స పొందుతున్న వైఎస్ఆర్సిపి చీరాల ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు త్వరగా కోలుకోవాలని, చీరాల మండలం కొత్తపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ పోలేరమ్మ అమ్మవారికి, వైసిపి యువ నేత, అమ్మవా రి దేవ స్థాన కమిటీ అధ్యక్షులు బక్కా శివప్రసాద రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజా సేవ చేసేందుకు, పార్టీ కార్యక్రమాలలో మళ్ళీ చురుకు గా పాల్గొనేలా, వైసిపి ఇంచార్జి ఆరోగ్య పరిస్థితి మెరుగు పడేలా ఆశీర్వదించమని, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు.

## అధ్వాన రోడ్ల అభివృద్ధికి అంచనా ప్రతిపాదనలు

### మూడు నెలలు గడుస్తున్నా మొదలుకాని పనులు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 24: విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలంలో కూతవేటి దూరంలో ఉన్న లోడగలవానిపాలెం పంచాయతీ శ్రమజీవుల కాలనీ బాలికల వసతి గహానికి వెళ్లే మార్గంలో శిథిలమైన రోడ్డును మండల ఇంజనీరింగ్ అధికారి వెంకటే శ్వర్లు ఇటీవల మూడు నెలల క్రితం పరిశీలించారురోడ్డు పొడవు, వెడల్పులు కొలతలు వేసి, నిర్మాణానికి అవసరమైన అంచనా ప్రతిపాదనలు రూపొందించి మూడు నెలలు కావస్తున్న నేటికీ పనులు మొదలు కాలేదురోడ్డు పనులు ప్రారంభిస్తామని గత సర్వసభ సమావేశంలో తెలియజేసినప్పటికీ అసలు పనులు ఎందుకు కావడం లేదో శ్రమజీవుల కాలనీవాసులు బాలికల వసతి గృహం విద్యార్థులు అయోమయంలో ఉన్నారుమండల కార్యాలయానికి కూత వేటి దూరములో ఉన్న రోడ్డు గత కొన్ని సంవత్సరాలుగా అద్వాన స్థితిలో ఉండటం అధికారులు ప్రజాప్రతిని చూస్తున్న నీవారణ చర్యలు చేపట్టకపోవడం బాధాకరం.దసరా సెలవులు ముగుస్తున్న విద్యార్థులుబాలిక వసతి గృహాలకు చేరుకొని ప్రతిరోజు ఈ రోడ్డు ద్వారానే పాఠశాలకు వెళ్ళవలసి పరిస్థితి నెలకుంది. ఏ రోజు ఇలాంటి ప్రమాదాలు జరుగుతాయోనని విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారుఇప్పటికైనా రోడ్డు ఏర్పాటు చేసి ప్రమాదాల నివారించాలని కోరుతున్నారుఈ సందర్భంగా స్థానిక మహిళ కె. నాగరాణి మాట్లాడుతూ శ్రమజీవుల కాలనీలో రోడ్డు, డ్రైనేజీలు అధ్వానంగా ఉండడంతో నానా అవస్థలు పడుతున్నామని, వీటిని బాగుచేసేందుకు ఎమ్మెల్యే ముత్తంశెట్టి చర్యలు చేపట్టాలని కోరారు.

## సత్తెనపల్లి ఏరియా హాస్పిటల్ లో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలి



సత్తెనపల్లి ప్రజాపాలన :హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో ఈరోజు సాధారణ సమావేశం జరిగిందిహాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు రక్తం ఎక్కువగా అవసరం అవుతుందని బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం ద్వారా ఉచితంగానే పేద ప్రజలకి రక్తదానం చేయొచ్చని ఆదేశిగా కమిషనర్ కి హాస్పటల్ అభివృద్ధి కమిటీ తరపున వినతిపత్రం అందజేయాలని కోరారు. గర్భిణీ స్త్రీలే కాకుండా సాధారణ ప్రజలకు కూడా జ్వరాల వల్ల ప్లేట్లెట్లు మరియు రక్తం హీనత బాగా ఉందని బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం ద్వారా ఎంతో మందికి మేలు చేయవచ్చు అని తెలియజేశారు. అంబటి రాంబాబు గారి సూచనలు ప్రకారం ఈ లెటర్ కమిషనర్ కి అందజేస్తామని తెలియజేశారు.మెడికల్ సూపర్డెంట్ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ సత్తెనపల్లి ఏరియా హాస్పిటల్ బ్లడ్ స్టోరేజ్ పాయింట్ ఉందని అయినప్పటికీ బ్లడ్ బ్యాంకు రావడంలో ఎక్కువమందికి సేవ చేసే అవకాశం ఉంటుందని అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో లెటర్ ని కమిషనర్ కి పంపించి అతి త్వరలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడానికి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారుఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సూపర్డెంట్ లక్ష్మణ్ రావు, అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ, ఆర్ ఎం ఓ శోభారాణి, నర్సింగ్ సూపర్డెంట్ రాధ, మెడికల్ సూపర్వైజర్ విజయలక్ష్మి, డాక్టర్ కృష్ణమూర్తి, గైనకాలజిస్ట్ సుజాత మొదలగు వారు పాల్గొన్నారు

## జెడ్ రాగంపేటలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహిళా చైతన్య రథయాత్ర

### హాజరైన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.: కాకినాడ జిల్లా కిర్లంపూడి అక్టోబర్ 24: గండేపల్లిమండలం జెడ్ రాగం పేట గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహిళా చైతన్య రథయాత్ర టిడిపి నాయకులు కందుల కొండయ్య చౌదరి(బాబ్జి) ఉండవల్లి వరప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ హాజరై బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహిళల చైతన్య రథయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రథయాత్ర కమిటీ ఎస్వీఎస్ అప్పలరాజు, పాలూరి బోస్ బాబు, కంచుమర్తి రాఘవ హాజరై గ్రామంలో మహిళలతో ఇంటింటికీ తిరిగి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ చంద్రబాబు కోసం ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ప్రతి ఒక్కరు టిడిపికి మద్దతు ఇచ్చి రేపు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ 1500/- లు, తల్లికి వందనం కింద చదువుకునే పిల్లలు అందరికి సంవత్సరానికి రూ 15000/- లు, దీపం పథకం కింద సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఉచితం, అదే విధంగా జిల్లా పరిధిలో బస్సు ప్రయాణం ఉచితం తదితర సంక్షేమ పథకాలు తెలుగుదేశం పార్టీ అధికారం వచ్చిన మొదటి వంద రోజుల్లోనే ప్రవేశపెడుతుంది అని, కాబట్టి వచ్చే 2024 ఎన్నికల్లో చంద్రబాబుని ముఖ్యమంత్రిని గా జ్యోతుల నెహ్రూ ను ఎమ్మెల్యేగా చేసుకోవాలనిప్రచారం నిర్వహించారు. జగన్ ఎన్ని దుర్మార్గపు చర్యలు చేసిన చివరకు న్యాయమే గెలుస్తుందని చంద్రబాబు కడిగిన ముత్యంలో బయటకు వస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో నిమ్మలపూడి వీరాంజనేయు ప్రసాద్, కురుకూరి సత్య శ్రీనివాస్, బొడ్డు సూరిబాబు, బుద్దాల శ్రీను, దేవరపల్లి వెంకటేష్ పలివెల ఆనందరావు గోవర్త అబ్బాయి, పోలినాటి ధర్మానందకుమారి, నకి రెడ్డి సూర్యావతి, గుమ్మల అనంతలక్ష్మి, గొల్లవిల్లి శ్రీదేవి, రాపాక లక్ష్మి, చెక్కా మరియా, గెద్దాడ సత్యవేణి, తిప్పన సత్యవతి, గొల్లవిల్లి వరలక్ష్మి, కడారి లక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నవంబర్ 5న తిరుపతి లో జరిగే బి.సి.ఇ.ఎఫ్ మహాసభ ను జయప్రదం చేయండి...బిసిఇఎఫ్.






గుంటూరు: బి.సి ఎంప్లాయిష్ ఫెడరేషన్ ఎ.పి( రి.నెం.333/2018) వారి ఆధ్వర్యంలో తిరుపతి లో జరిగే ప్రథమ మహాసభ కు బి.సి ఉద్యోగ, ఉపాధ్యాయులు, బి.సి నాయుకులు,బి.సి విద్యార్దులు విరివిగా హాజరై కార్యక్రమంను జయప్రదం చేయాలనీ బి.సి ఎంప్లాయిష్ ఫెడరేషన్ ఎపి/ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శివ పూర్ణయ్య, మేకల సుబ్బారావు లు ఉద్యోగులు,ఉపాధ్యాయులను కోరారు. గుంటూరు అరండల్ పేట నందలి బి.సి ఎంప్లాయిష్ ఫెడరేషన్ జిల్లా కార్యాలయంలో ప్రథమ సభ గోడ పత్రిక ను బి.సి.ఎంప్లాయిష్ ఫెడరేషన్ నాయుకుల చే ఆవిష్కరణ చేయుంచినారు. ఈ సందర్భంగా ప్రముఖ బి.సి ఉద్యోగుల నాయుకులు శ్రీ శ్రీనివాస రావు మాట్లాడుతూ బి.సి ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్ లు కల్పించాలనీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసారు.రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, పూర్వపు అధ్యక్షులు శ్రీ యం.వి.ప్రసాద్,శ్రీ సాదం సత్యనారాయణ గార్లు మాట్లాడుతూ తిరుపతి లో జరిగే సమావేశం ఉద్యోగుల సమస్యలపై పలు చర్చలు,తీర్మానాలు జరుగుననీ తెలిపారు. బి.సి.ఇ.ఎఫ్ రాష్ట్ర నాయుకులు శ్రీ టి.శ్రీనివాసరావు, శ్రీ జువ్వా జ్ఞానేశ్వరావు,శ్రీ కుమార్ రాజా,శ్రీ దేవ ప్రసాద్,శ్రీ చిరంజీవి చారి గార్లు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు,ప్రయోజనాలు,జి.ఓలు తదితర అంశాలపై చర్చలు జరుగున కావున విరివిగా హాజరు కాగలరనీ కోరారు. అనంతరం ప్రథమ మహాసభ గోడ పత్రికను ఆవిష్కరణ చేసారు.

## రెచ్చిపోతున్న గుప్తనిధుల వేటగాళ్లు

ఒంగోలు, అక్టోబరు 24 :ఏపీలో గుప్త నిధుల వేటగాళ్లు రెచ్చిపోయారు. తాజాగా, 2 రోజుల క్రితం ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం పిట్టికాయగుళ్ల గ్రామంలోని శివాలయంలో గుప్త నిధుల కోసం గుర్తు తెలియని వ్యక్తులు తవ్వకాలు జరిపారు. గ్రామ సమీపంలోని పిటికేశ్వర ఆలయంలో నంది విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారు. ఎంతో చరిత్ర కలిగిన ఈ ఆలయంలో గతంలో కూడా గుప్త నిధుల కోసం అన్వేషణ జరిగినట్లు తెలుస్తోంది. నంది విగ్రహం పొట్టలో వజ్రాలున్నాయని వదంతులు వ్యాపించడంతో విగ్రహాలు ధ్వంసం చేశారని గ్రామస్థులు అనుమానించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.ఇటీవల ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం కనపర్తిలో గుప్త నిధుల వేటగాళ్లు రెచ్చిపోయారు. గ్రామంలోని పురాతన శివాలయంలో బీభత్సం సృష్టించారు. క్రీ.శ రెండో శతాబ్దం నాటి ఏలేశ్వర స్వామి పేరుతో ఉన్న శివాలయంలో అక్రమంగా తవ్వకాలు చేపట్టారు. ఇక్కడ కూడా నంది విగ్రహాన్ని ధ్వంసం చేశారు. విగ్రహానికి రెండు రంధ్రాలు చేసి జిలెటిన్ స్టిక్స్ పెట్టి పేల్చేశారు. ఈ దుశ్చర్యతో గ్రామంలో అలజడి నెలకొంది. దీనిపై గ్రామస్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆందోళనకు దిగారు. ఈ ఘటనపై విచారించిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. అయితే, పురాతన ఆలయాలనే దుండగులు టార్గెట్ చేస్తుండడంతో గ్రామంలో రక్షణ చర్యలు చేపట్టాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు.పురాతన ఆలయాలు భారతీయ సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంపదకు ఆనవాళ్లని వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. అలాంటి చరిత్ర కలిగిన ఆలయాలపై గుప్త నిధుల వేటగాళ్లు కళ్లు పడుతున్నాయని, గుప్త నిధుల పేరుతో ఆలయాలను ధ్వంసం చేస్తున్నారని, వీటిని అరికట్టేలా పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## చదువుపై ఏకాగ్రత సాధనకు సరస్వతి విగ్రహ ఏర్పాటు

వేటపాలెం, అక్టోబర్ 24,ప్రజాపాలన : విద్యార్థులలో చదువు పై ఏకాగ్రత సాధనకు, సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని, పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు అన్నారు.వేటపాలెం మండలం, దేశాయిపేట గ్రామపంచాయతీ జిల్లా పరిషత్ హైస్కూల్,మండ ల పరిషత్ స్కూలు ఆవరణలో, సరస్వతీ దేవి విగ్రహం ఏర్పాటుకు, భూమి పూజ నిర్వహించారు. అశ్వయుజ మాసం, దేవీ నవరాత్రుల ఉత్స వాలసమయంలో, సరస్వతి దేవి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసే అవకాశం రావడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని, పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు అన్నారు. భూమి పూజా కార్య క్రమానికి పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు,ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ఐ.పురుషోత్తం విచ్చేసి సరస్వతిమాత విగ్రహ ఏర్పాటుకు, భూమి పూజ చేశారు.రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సత్రం మల్లేశ్వరరావు, గుత్తి విశ్వేశ్వరరావు, నాసిక శివప్రసాద్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ రవిబాబు భూమి పూజా కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల సంఘం ప్రధానకార్యదర్శి, పాఠశాల ఉపాధ్యాయులు సుంకర వెంకట లక్ష్మి ప్రసాద్ అధ్యక్షత న జరిగిన సభలో మండల విద్యాశాఖాధికారి ఐ.పురుషోత్తం మాట్లాడుతూ, సరస్వతి విగ్రహం ఏర్పాటు చేయుడంవల్ల, విద్యార్థులలో క్రమశిక్షణ, ఏకాగ్రతా భావం కలుగుటకు అవకాశం ఏర్పడుతుం దని, విద్యార్థులలో మనసుకు పాజిటివ్ వైబ్రేషన్స్ పెంపొం దించుటకు దోహద పడుతుంద న్నారు. పట్ట భద్రులసంఘం వారు విద్యాభివృద్ధికి చేస్తున్న సేవలను కొనియాడుతూ, మండలం లో ఇటువంటి సంస్థ యొక్క సేవలను, సహకా రాన్ని కోరుతున్నామన్నారు. సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ, వెనుక బడిన ప్రాంతంలో ఉన్న పాఠశాల హైస్కూల్ నందు, సరస్వతీ విగ్రహ ఏర్పాటుకు అవకాశం ఇచ్చిన అధ్యాపకబృందానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, సంఘం తరఫున విద్యాభివృద్ధికి ఉ పాధ్యాయులు చేస్తున్న సూచనలకనుగుణంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమం లో సంఘం ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌రావు మాస్టర్ మాట్లాడు తూ, సంఘం తరఫున అనేక మంది పేద విద్యార్థులకు స్ఫూర్తిని నింపి, విద్యా వంతులుగా అవటానికి ఆర్థికసహకారం అందిం చడం జరిగింద ని, అనేక మంది సంఘం ద్వారా చేయూతను పొంది, దేశ విదేశాలలో ఉన్నత స్థాయిలలో ఉన్నారని, అయితే సంఘం యొక్క ఆశయం, తిరిగి వారు ఇతరులకు సహకారం అందించాలని కోరుకుం టున్నామ న్నారు.కార్యక్రమంలో పట్టభద్రుల సంఘం కోశాధికారి సజ్జా శ్రీధర్‌బాబు, సభ్యు లు నాగరాజు, శరత్ బాబు, నాగాం జనేయులు,



మస్తాన్ రెడ్డి, రామ కృష్ణ, హైస్కూల్ హెచ్.ఎం.విజయ లక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు కె.మల్లేశ్వరి, అధ్యాపకులు కె.మాల్యాద్రి, డి.గోపాలకృష్ణమూర్తి, ఉమ్మటి పార్వతి, బుచ్చమ్మ, ఎం.శైలజ, అశోక్ కుమార్, వెంకటేశ్వర్లు, పాఠశా ల పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు హరిబాబు, లలిత తదితర గ్రామపెద్దలు, ఉన్నత విద్యావంతులు పాల్గొన్నారు.

## ప్రజా వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట: ప్రభుత్వ విప్ గ్రంధి



భీమవరం, అక్టోబర్ 24 (ప్రజాపాలన ప్రతినిధి) : తమ ప్రభుత్వం ప్రజా వైద్యానికి పెద్ద పీట వేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వైద్యానికి భీమవరం పెట్టింది పేరని ఆయన అన్నారు. స్థానిక ఉండి రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ వెంకటేశ్వర పాలీ క్లినిక్ ఆస్పత్రిని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ భీమవరం పట్టణం భవిష్యత్తులో మెట్రోసిటీగా మారనుందని అనేక వ్యాపారాలకు సంబంధించిన కార్పొరేట్ సంస్థలు ఇప్పటికే పట్టణంలో వెలిశాయని, మరి కొన్ని సంస్థలు కూడా రానున్న రోజుల్లో అడుగు పెడుతున్నాయని పేర్కొన్నారు. దాదాపు అన్ని వ్యాధులకు కూడా వైద్య సేవలు అందించే ఆసుపత్రులు పట్టణంలో నెలకొంటున్నాయని భీమవరం జిల్లా కేంద్ర కావడంతో జిల్లా నలుమూలల నుండి ప్రజలు నిత్యం పెద్ద సంఖ్యలో వస్తున్నారని,%శ్రీ% ఈ నేపథ్యంలో భీమవరం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కొత్యాల వంశీకృష్ణ, డాక్టర్ కొత్యాల పవన్ కుమార్, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ గుడాల పద్మ, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ జాఫర్ వలి, డాక్టర్ మధు బాబు, డాక్టర్ శివలక్ష్మి, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య, మావుళ్ళమ్మ ఆలయ దేవస్థానం చైర్మన్ మానేపల్లి నాగన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలి



భీమవరం, అక్టోబర్ 24 (ప్రజాపాలన ప్రతినిధి) : సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆకాంక్షించారు. రాయలం గ్రామంలో వైసీపీ నాయకుడు తోటనాగు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా మహోత్సవాల సందర్భంగా మంగళవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ జగన్మాత ఆశీస్సులు అందరిపైనా ఉంటాయని అన్నారు. దేవీ శరన్నవరాత్రులలో భాగంగా అనేకమంది భక్తులు భవాని మాలలు ధరించి అమ్మవారి దీక్ష చేయడం మహా పుణ్య కార్యక్రమమని అన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, జిల్లా ఎంపీపీ సంఘం అధ్యక్షులు పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు, చిన్నమిల్లి నాగన్న, వెంకట్రాయుడు, పంచదార శ్రీను, అర్జునరావు, తోట భోగయ్య, కోడె యుగంధర్, రామిశెట్టి జయసూర్య తదితరులు పాల్గొన్నారు.

## బాబు విడుదల కోరుతూ శమీ వృక్షానికి పూజలు



భీమవరం, అక్టోబర్ 24 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసుల కేసుల నుండి బయటపడి జైలు నుండి త్వరగా విడుదల కావాలని కోరుతూ భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్చార్జి, పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు తోట సీతారామ లక్ష్మి ఆధ్వర్యంలో భీమవరం పట్టణ తెదేపా అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు అధ్యక్షతన స్థానిక నరసయ్య అగ్రహారం కోడవల్లి రోడ్డులోని శ్రీ ఆంజనేయ స్వామి గుడివద్ద శ్రీ దుర్గాదేవి నవరాత్రుల పీఠంవద్ద సోమ వారం శమీవృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తమ అధినేత చంద్రబాబు నాయుడు జైలు నుండి త్వరగా విడుదల కావాలని ఆకాంక్షిస్తూ గోత్ర నామాలతో కూడిన చీటీలను శమీవృక్షంపై ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## భారత్ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటోని ముద్రించాలి



న్యూఢిల్లీ.. అక్టోబర్ 24 (ప్రజాపాలన ప్రతినిధి. )అంబేద్కర్ చిత్రపటాన్ని ఇండియన్ కరెన్సీ పై ముద్రించాలని రంజిత్ ఓఫిర్ అన్నారు. ఢిల్లీ లో జరిగిన నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రంజిత్ ఓఫిర్ , ఆంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ చైర్మన్ కాల్వ రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంజిత్ ఓఫీర్ మరియు ఆంధ్ర ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు అంబేద్కర్ హాస్య సాధన కమిటీ చైర్మన్ కాల్వ రవి మాట్లాడుతూ అంబేద్కర్ పేరు చెప్పుకొని బ్రతుకుతున్న వారు ఆయన రాసిన రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తున్న పెద్ద పెద్ద నాయకులు ఎదిగారని అన్నారు. ఈ అంశం పై మాట్లాడకపోవడం చాలా బాధకరం అని కాల్వ రవి అన్నారు. ఇప్పటికైనా వారు సిగ్గు తెచ్చుకొని అంబేద్కర్ వారసులు అని చెప్పుకుంటున్న వారు అంబేద్కర్ ఫోటోని కరెన్సీ పై ముద్రించే అంశాన్ని ప్రతి ఒక్క భారతీయుడు కూడా స్పందించాలని కాల్వ రవి అన్నారు... ఈ కార్యక్రమంలో రంజిత్ ఓఫిర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఫోటోని ఇండియన్ కరెన్సీ పై ముద్రించాలని డిమాండ్ చేశారు రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా రూప కర్త డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. ఫోటో నీ భారత కరెన్సీ పై ముద్రించడమే న్యాయం అని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరియు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దృష్టికి తీసుకు వెళ్లి చర్చలు జరిపి అంబేద్కర్ ఫోటోని ఇండియన్ కరెన్సీ పై ముద్రించే విధంగా కృషి చేస్తాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాంబేలు శాంతి భాయ్ ,దేవునిదయ ,అబ్బులు ,జాషువా , యోన ,మరియు అంబేద్కర్ వాదులు భారీగా ప్రజలు ఈ మీటింగ్ లో పాల్గొన్నారు.

## బాబుకి తోడుగా నియంత పై పోరాటం



పల్నాడు జిల్లా . నరసరావుపేట. అక్టోబర్ 24 (ప్రజా పాలన ప్రతినిధి): జగన్ రెడ్డి నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా. చదలవాడ అరవింద బాబు అన్నారు. చంద్రబాబు పాలనలో అభివృద్ధి,సంక్షేమంలో ముందుండే రాష్ట్రాన్ని జగన్ రెడ్డి దోపిడీకి కేంద్రంగా మార్చాడని పేర్కొన్నారు. రూపాయి అవినీతి నిరూపించకుండా ఆరోపణలతో చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసి,40 రోజులకు పైగా జైల్లో పెట్టి జగన్ రెడ్డి పైసాచిక ఆనందం పొందుతున్నాడని అన్నారు. జగన్ రెడ్డి అరాచక పాలనను,చంద్రబాబు పై సాధిస్తున్న కక్ష సాధింపు చర్యలను నిరిరసిస్తూ 'నియంత పై పోరాటంలో బాబుకి తోడుగా మేముంటాం' అంటూ రొంపిచర్ల మండలం కర్లకుంట గ్రామంలో భారీ కాగడాల ర్యాలీ నిర్వహించారు. నియంతలా వ్యవహరించే జగన్ రెడ్డిని నేలకూల్చే వరకు వెనక్కి తగ్గబోము అని అన్నారు. ప్రజల కోసం బతికి,ఆంధ్ర రాష్ట్ర ప్రజల్ని అగ్రస్థానంలో నిలపాలని తపించిన మా నాయకుడిని వేధింపులకు దిగి జగన్ తన ప్రభుత్వానికి తానే సమాధి సిద్ధం చేసుకున్నాడన్నారు. పేదలు ఆకలి బాధ పడకుండా చంద్రబాబు అన్న క్యాంటీన్ పెట్టారు,యువతకి మెరుగైన ఉద్యోగాలు కల్పించడం కోసం స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు పెట్టారు. పెట్టుబడులు రప్పించి,పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకి అండగా నిలిచి,అలాంటి మా నాయకుడిని వేధించే జగన్ రెడ్డికి తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తల సత్తా ఏంటో చూపిస్తామని డా. చదలవాడ సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు టీడీపీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు,రాష్ట్రకార్యదర్శులు గొనుగుంట్ల కోటేశ్వరరావు,నల్లపాటి రాము,గ్రామ టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలి



నరసాపురం, అక్టోబర్ 24 (ప్రజాపాలన ప్రతినిధి) :వినియోగదారులకు అవసరమైన ఉత్పత్తులను అందించి నాణ్యమైన సేవలతో వినియోగదారులను ఆకట్టుకొని తద్వారా వ్యాపారంలో అభివృద్ధి సాధించాలని కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్, నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు అన్నారు. స్థానిక రుస్తుంబాద రామాలయం సెంటర్ గాంధీ బొమ్మ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన కమల స్టైలిష్ ఉమెన్ బోటిక్ ను మంగళవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజుతో కలిసి కొవ్వలి రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. వినియోగదారులకు నమ్మకమైన నాణ్యమైన సేవలు అందించాలని తద్వారా వారి నమ్మకాన్ని, విశ్వాసాన్ని సాధించాలని రామ్మోహన్ నాయుడు సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, ఆకుల భుజంగరావు, గుడాల నాని, మల్లాడి మూర్తి, మూస్కాడి రవి, రాజబాబు, సంకు భాస్కర నాయుడు, బోగిరెడ్డి ముత్యం, రేవు పద్మారావు, నందా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా ఆధ్వర్యంలో జగనాసుర దహనం



నరసాపురం, అక్టోబర్ 24 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసిపి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి 45 రోజులకు పైగా జైలులో నిర్బంధించడాన్ని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు బాబుకు తోడుగా మేము సైతం పేరుతో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం రాత్రి జగనాసుర దహనం కార్యక్రమం నిర్వహించారు. ఈ జగనాసుర దహనం కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడానికి ప్రయత్నించినా పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో తెదేపా నాయకులు కార్యకర్తలు పోలీసుల నుండి తప్పించుకొని సైకో పోవాలి సైకిల్ పాలన రావాలి, చంద్రబాబును తక్షణమే జైలు నుండి విడుదల చేయాలని నినాదాలు చేస్తూ జగనాసుర దహనం కార్యక్రమాన్ని నిర్వహించి జగనాసురుడి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు వాతాడి ఉమామహేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, పార్టీ సీనియర్ నాయకులు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, కొల్లు పెద్దిరాజు సంధి నరసింహారావు, బర్రె మురళి, మల్లాడి మూర్తి, సంకు భాస్కర నాయుడు, కోరాడ పాపారావు, బోరా చిన్నాయమ్మ, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తేజ నర్సింగ్ హోంని ప్రారంభించిన శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా . నరసరావుపేట .అక్టోబర్ 24 (ప్రజా పాలన ప్రతినిధి. )నరసరావుపేట పట్టణంలోని స్థానిక పల్నాడు రోడ్డులోనే డాక్టర్ బొట్ట రఘు ప్రసాద్ ,లితేజ నర్సింగ్ హోంనిలి మంగళవారం నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. గోపిరెడ్డి మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరికరాలతో అందరికీ అందుబాటులో ఉండేలా వైద్య సదుపాయాలు మంచి ఆహ్లాదకరమైన వాతావరణం అందరికీ అందుబాటులో వైద్యం నరసరావుపేటలో ఉందని. పేద ప్రజల కోసం జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వైద్య పరీక్షలన్నీ మరియు వైద్య సదుపాయాలు అందిస్తున్నామని తెలిపారు అనంతరం నూతన హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ ఇంచార్జ్ లు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి లక్ష వెయ్యి నూట పదహారు రూపాయల విరాళం అందజేసిన రవీంద్రనాథ్ అండ్ కో



నందిగామ అక్టోబర్ 24 ప్రజా పాలన ప్రతినిధిపట్టణానికి చెందిన కాపా రామ సీతమ్మ గుత్త వారి పాలెం గ్రా మంలో బృందావన్ చారిటబుల్ ట్రస్ట్ వారిచే నిర్మింప చేస్తున్న వృద్ధాశ్రమానికి 1,01,116/ రూపాయలు వి రాళంగా ఇచ్చారు. వీరు కమ్మవారిపాలెం కాపారామల క్ష్మమ్మ సేవా సమితికి చైర్మన్ గా వ్యవహరిస్తున్నారు వీరి పూర్వీకులచే భద్రాచలంలో శ్రీ రాముని క ళ్యాణ మందిరానికి ఎదురుగా గల శ్రీ గోవింద స్వామి మరి యు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయాలలో వీరి వంశీకులచే గత 99 సంవత్సరాలుగా శ్రీ రామనవమికి అక్కడకు వచ్చే భక్తులకు భోజనసౌకర్యం అందించ టం జరుగుతుంది. ఈ సంవత్సరం శతాబ్ది ఉత్సవాలు జరుపుకోబోతున్నట్లుగా వారి కుమారులు కాపా కృష్ణ ప్రసాద్, కాపా రవీంద్రనాథ్, కాపా భానుప్రసాద్ తెలి యజేశారు. ఈ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కరోనా సమ యంలో నందిగామ లో కూడా కరోనా బాధితులకు ఇంటింటికి , అనాథలకు , వృద్ధులకు భోజనం ప్యాకె ట్లుఅందించటం జరిగిందని.. వారు ఈ సందర్భంగా తెలియజేశారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట అక్టోబర్ 24 ప్రజా పాలన ప్రతినిధి ని యోజకవర్గంలో పలు ఆరోగ్య సమస్యలతో బాధప డుతున్న పలువురు బాధితులకు ముఖ్యమంత్రి స హాయ నిధి చెక్కులను ప్రభుత్వవిప్ సామినేని ఉద యభాను అందజేశారు. వీరిలో వత్సవాయి గ్రామానికి చెందిన భూక్య సక్కుబాయికి 65 వేలు,చిట్యాల గ్రా మానికి చెందిన సజ్జనపు కోటేశ్వరమ్మకి 58వేలు, అదే విధంగా మంగోల్లు గ్రామానికి చెందిన పెద్దినేని నరసిం హారావుకి 1.50 వేల రూపాయల ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఓ వైపు ఆరోగ్యశ్రీ పథకం తో ఎందరో పేదలు ఉచిత వైద్య సేవలు పొందుతుం టే,సీఎంఆర్ఎఫ్ కింద మరింత మందికి బాసటగా ని లవడం దేశంలో ఎక్కడా లేదని అన్నారు. ప్రతి కుటుంబానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్రె డ్డి ఒక పెద్ద కొడుకుగా,ప్రతి కుటుంబానికి ఆర్థికాభి వృద్ధి కల్పించేందుకు కృషిచేస్తున్నారనితెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కనకదుర్గ అమ్మవారిని విగ్రహాన్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య శ్రీరామ్ చిన్నబాబు



జగ్గయ్యపేట అక్టోబర్ 24 ప్రజా పాలన ప్రతినిధి దస రా నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని ఎ న్ఎస్పీ కాలనీ నందు ఏర్పాటుచేసిన కనకదుర్గ అమ్మ వారి విగ్రహాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యశ్రీరామ్ చినబాబు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారుఅనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నా రుఈ కార్యక్రమంలో నాయకులు మరియు శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు తదిత రులు పాల్గొన్నారు

## ప్రభాస్‌కు స్పెషల్

## బర్త్ డే విషెస్ తెలిపిన "కన్నప్ప" టీం!




డైనమిక్ స్టార్ మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప ప్రపంచ వ్యాప్తంగా క్రేజ్ పెంచుకుంటూపోతోన్న సంగతి తెలిసిందే. మంచు విష్ణు కన్నప్ప చిత్రంలో ప్రతీ ఇండస్ట్రీలోని స్టార్ హీరో భాగస్వామి అవుతున్నారు. టాలీవుడ్ నుంచి ప్రభాస్, కన్నడ ఇండస్ట్రీ నుంచి శివ రాజ్ కుమార్, కేరళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ఇలా ప్రతీ ఒక్క స్టార్ హీరో కన్నప్ప చిత్రంలో ముఖ్య పాత్రలను పోషించనున్నారు. దీంతో ఈ చిత్రంతో నేషనల్ వైడ్‌గా హైప్ పెరిగింది. ప్రభాస్ బర్త్ డే (అక్టోబర్ 23) సందర్భంగా కన్నప్ప టీం డార్లింగ్‌కు ప్రత్యేకంగా పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలిపింది. ప్రభంజనమై ప్రేక్షక హృదయాలను మనసుతో, వ్యక్తిత్వంతో, నటనతో గెలుచుకుని.. ప్రపంచమంతా శభాష్ అనిపించుకుంటున్న మా ప్రభాస్‌కి జన్మదిన శుభాకాంక్షలు. శతమానం భవతి శత శత మానం భవతి అంటూ కన్నప్ప స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది. బుల్లితెరపై మహాభారతం సీరియల్‌ను తీసిన ముఖేష్ కుమార్ సింగ్ ఈ కన్నప్ప చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. శివ భక్తుడైన కన్నప్ప కథను ఆధారంగా తీసుకుని చేస్తున్న ఈ మూవీలో కన్నప్పగా మంచు విష్ణు కనిపించబోతోన్నారు. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీకి పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయి మాధవ్, తోట ప్రసాద్ వంటి వారు రచనా సహకారం చేశారు. ప్రస్తుతం కన్నప్ప టీం న్యూజిలాండ్‌లో షూటింగ్ చేస్తున్న సంగతి తెలిసిందే. మిగతా నటీనటులు, సాంకేతిక బృందం వివరాలను మేకర్లు త్వరలోనే ప్రకటించనున్నారు.

## "దేవర" నుండి పవర్ ఫుల్ పోస్టర్ రిలీజ్!




గ్లోబల్ స్టార్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో, స్టార్ డైరెక్టర్ కొరటాల శివ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ ఎంటర్టైనర్ దేవర. జనతా గ్యారేజ్ తర్వాత వీరి కాంబినేషన్ లో వస్తున్న చిత్రం కావడంతో సినిమా పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అంతేకాక ఆర్ ఆర్ ఆర్ మూవీ తర్వాత ఎన్టీఆర్ చేస్తున్న చిత్రం ఇదే.అయితే నేడు మేకర్స్ ఈ సినిమా కి సంబందించిన సరికొత్త పోస్టర్ ను విడుదల చేసారు. వరల్డ్ లోనే డెడ్లిఎస్ట్ వెపన్ ఎన్టీఆర్ పట్టుకున్నది అంటూ పోస్టర్ ను విడుదల చేసారు. ఇది అందరినీ విశేషం గా ఆకట్టుకుంటుంది. జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ విలన్ పాత్రలో నటిస్తున్నారు. అనిరుద్ రవి చందర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 5 వ తేదీన వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో రిలీజ్ కానుంది.

## ఆహాలో సూపర్ రెస్పాన్స్ తో "ది గ్రేట్ ఇండియన్ సూసైడ్"

ది గ్రేట్ ఇండియన్ సూసైడ్ చిత్రానికి విప్లవ్ కోనేటి దర్శకత్వం వహించారు




మరియు కుమారి 21ఎఫ్ ఫేమ్ హెబ్బా పటేల్ చాలా అనూహ్యమైన పాత్రలో నటించారు. థ్రిల్లర్ ఇటీవలే ఆహా వీడియోలో ప్రసారం చేయడం ప్రారంభించింది. కొద్ది కాలంలోనే, నవల మరియు మనోహరమైన చిత్రం 50 మిలియన్ల వీక్షణ నిమిషాలను సంపాదించింది, ఇది చెప్పుకోదగిన %ుు% హిట్‌గా నిలిచింది. హెబ్బా పాత్రతో ప్రేమలో పడే నిస్వార్థ వ్యాపారవేత్తగా రామ్ కార్తీక్ నటించిన ఈ చిత్రంలో నరేష్ %ఎఖ% మరియు పవిత్రా లోకేష్ ఆసక్తికరమైన పాత్రల్లో నటించారు. జయప్రకాష్ మరో చక్కటి పాత్ర పోషించారు. చిత్రం యొక్క ఆవరణ, అసాధారణమైన క్లైమాక్స్ మరియు ట్విస్ట్‌లు దాని విజయానికి అతిపెద్ద కారణాలు. అతి తక్కువ సమయంలో ఆడియెన్స్ నుండి ది గ్రేట్ ఇండియన్ సూసైడ్ సూపర్ రెస్పాన్స్ ను సొంతం చేసుకుంది. రత్న శేఖర్ రెడ్డి మరియు డెబోరా కూడా ఉన్నారు, ఈ చిత్రం యొక్క సౌండ్ డిజైన్ మరియు ప్రొడక్షన్ డిజైన్ దీనిని ఆహ్లాదకరమైన వీక్షణగా మార్చాయి. లైటింగ్, సినిమాటోగ్రఫీ, టెన్షన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ విమర్శకుల ప్రశంసలు అందుకుంది.

## నటసింహంతో త్రిష..ఇది అభిమానుల్లో కాక!



కొన్నాళ్ల పాటు టాలీవుడ్ లో చక్రం తిప్పిన త్రిష అటుపై కేవలం కోలీవుడ్ కే పరిమితమైన సంగతి తెలిసిందే. చిరంజీవి... నాగార్జున..మహేష్ లాంటి స్టార్ హీరోలతో రొమాన్స్ చేసిన బ్యూటీ కాలక్రమంలో సొంత భాషకే అధిక ప్రాధాన్యతనిచ్చి అక్కడే సినిమాలు చేసింది. ఈనేపథ్యంలోనే లేడీ ఓరియేంటెడ్ నాయికగానూ సత్తా చాటా ప్రయత్నం చేసిందిగానీ...సక్సెస్ అవ్వలేదు. ప్రేక్షకులు ఆమెని సోలోగా యాక్సెప్ట్ చేయలేదు. ఈ క్రమంలో అవకాశాలు తగ్గాయి. మైండ్ బ్లాక్ కానీ 'పొన్నియిన్ సెల్వన్స సక్సెస్ తో అమ్మడు ఒక్కసారిగా బౌన్స్ బ్యాక్ అయింది. ఆ సినిమాలో అమ్మడి పెర్ఫార్మెన్స్ ..బ్యూటీ మరోసారి ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయింది. సరిగ్గా అదే సమయంలో సోషల్ మీడియా లో ఫాలోవర్స్ ని పెంచుకోగల్గింది. ఈ క్రమంలో విజయ్ తో నటించే ఛాన్స్ వచ్చింది. అదే లియో. ఇందులో అమ్మడు అందంతో మరోసారి ఫిదా చేసింది. ఆ సినిమా సక్సస్ సహా బ్యూటీ త్రిషని మళ్లీ బిజీ నాయికగా మారుస్తున్నట్లు కనిపిస్తుంది. టాలీవుడ్ లో ఆమె పేరు జోరుగా వినిపిస్తుంది. ఇప్పటికే చిరంజీవి లైనప్ లో ఉన్న సినిమాల విషయంలో త్రిష పేరు తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో తాజాగా నటసింహ బాలకృష్ణ సరసన ఆమెని లాక్ చేసినట్లు వినిపిస్తుంది. త్వరలో బాలయ్య బాబి దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్న సంగతి తెలిసిందే. ఇందులో బాలయ్యకి జోడీగా త్రిష అయితే బాగుంటుందని బాబి సహా నిర్మాత నాగ వంశీ భావిస్తున్నారు ట. త్రిష లాక్ అయితే అభిమానులకు స్వీట్ న్యూస్ అనే చెప్పాలి. ఇంతవరకూ అమ్మడు బాలయ్యతో జత కట్టింది లేదు. ఆ జోడీని తెరపై చూడాలని చాలా కాలంగా ఎదురు చూస్తున్నారు. బాలయ్య వయసుని సైతం పక్కాగా మ్యాచ్ చేయగల నటి. అదే జరిగితే తెరపై ఈ జంట క్రేజీగానే ఉంటుంది. ఇప్పటి వరకూ బాలయ్యని ఎక్కువగా నయనతార.. ప్రగ్యాజైశ్వాల్ లాంటి హీరోయిన్లతోనే ఎక్కువగా చూసాం. త్రిష కూడా తోడైతే! తెర మరింత నిండుగా ఉంటుంది. ఈ సినిమా వచ్చే ఏడాదిలో సెట్స్ పైకి వెళ్లనుందని సమాచారం.

## నయనతార-ఐశ్వర్యరాయ్ మధ్య పోటీ



నయనతారతో ఐశ్వర్యారాయ్ పోటీనా? ఇది చదవటానికి జోక్ గా ఉన్నా....మ్యాటర్ లో మాత్రం చాలా సీరియస్ అండోయ్. అవును..ఇద్దరు ఇప్పుడు ఓ సినిమా ఛాన్స్ కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. అదీ ఐశ్వర్యారాయ్ అభిమానించే దర్శకుడు నుంచే ఈ రకమైన పోటీని ఎదుర్కోవడం ఆశర్యకరమైన అంశం. వివరాల్లోకి వెళ్తే...విశ్వనటుడు కమల్ హాసన్-మణిరత్నం కాంబినేషన్ లో ఓ సినిమాకి రంగరం సిద్దమవుతోన్న సంగతి తెలిసిందే. కొన్నేళ్ల తర్వాత ఈ కాంబినేషన్ చేతులు కలుపుతుంది. దీంతో ఈసినిమా ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తున్నారు. పొన్నియన్ సెల్వన్ సక్సెస్ తో మణిసార్ మళ్లీ ఫాంలో కి వచ్చేసారు. కమల్ హాసన్ కథల విషయంలో ఆచితూచి అడుగులేస్తున్నారు. ఇంతకు ముందు లా కమిట్ అవ్వడం లేదు. ఈ నేపథ్యంలో మణిరత్నం నుంచి పిలుపు రావడంతో ఆయన సినిమాకి కమిట్ అయ్యారు. అయితే ఇందులో కమల్ కి జోడీగా ఏ హీరోయిన్ ని ఎంపిక చేయాలి ? అన్న అంశంపై వాడి వేడి చర్చలు జరుగుతున్నాయట. ఈ నేపథ్యంలో ప్రముఖంగా నయనతార.. ఐశ్వర్యారాయ్ పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఎవర్నీ ఎంపిక చేయాలి? అన్న అంశంపై కమల్..మణిరత్నం సీరియస్ గా ఆలోచన చేస్తున్నారుట. ది పెర్ఫార్మర్ ఎవరు? ఫాంలో ఉన్న బ్యూటీ ఎవరు? ఇలా అన్ని రకాలుగా విశ్లేషించుకుని ఆ ఇద్దరిలో ఎవరో ఒకిరికి ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉంది. నయనతార ఫుల్ ఫాంలో ఉంది. కొన్నాళ్లగా అమ్మడికి తిరుగులేదు. ఇటీవలే జవాన్ తో బాలీవుడ్ లోనూ భారీ సక్సెస్ ఖాతాలో వేసుకుంది. టాలీవుడ్..కోలీవుడ్ లోనూ అమ్మడు దూకుడికి తిరిగులేదు. నయనతార కోసమే థియేటర్ కి వచ్చే అభిమానులెంతో మంది ఉన్నారు. ఇక ఐశ్వర్యారాయ్ చాలా కాలంగా అవకాశాలు లేక ఖాళీగా ఉంటుంది. మణిరత్నం గురనమానులు. ఆయన ప్రతిష్టాత్మక చిత్రాల్లో ఆస్థాన నటిలా పేరుగాంచింది ఐశ్వర్యారాయ్. కానీ ఇప్పుడు నయనతార కూడా పోటీగా ఉండటంతో ఐష్ కి ఈసారి ఉద్వాసన తప్పదని వినిపిస్తుంది. ఐశ్వర్యారాయ్ రూంలో కూడా చాలా రకాల మార్పులొచ్చాయి. మునుపటంత గ్లామర్ గా కనిపించలేదు. ఇవన్నీ ఐశ్వర్యారాయ్ కి నెగిటివ్ గా మారుతున్నాయి. మరి తుదిగా మణితర్నం-కమల్ ప్రాజెక్ట్ లో ఎవరు ఛాన్స్ దక్కించుకుంటారో చూడాలి.

## 'లియో' టాక్ పై లోకేష్ ఏం చెప్పబోతున్నాడు?




విజయ్-లోకేష్ కాంబినేషన్ లో తెరకెక్కిన' లియో' భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. తొలిరోజే సినిమా ఏకంగా 140 కోట్లకు పైగా వసూళ్లని సాధించింది. ఇప్పటివరకూ మొత్తం వసూళ్ల లెక్క 300 కోట్లగా తేలింది. విజయ్-లోకేష్ క్రేజ్ నేపథ్యంలో భారీ ఓపెనింగ్స్ రాబట్టిన చిత్రంగా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద ఓ రికార్డు. అయితే సినిమాపై తొలి షోతోనే నెగిటివిటీ కూడా తెరపైకి వచ్చింది. 'విక్రమ్' సినిమాతో పోల్చుతూ కామెంట్ల వర్షం కురిపించారు. కథ..కథనాలు బాగున్నప్పటికీ ఊహించిన స్థాయిలో సినిమా లేదని కామెంట్లు వినిపిస్తున్నాయి. సినిమా చాలావరకూ రొటీన్ గానే ఉంది తప్ప..అందులో లోకేష్ మార్క్ సినిమా కాదని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. తాజాగా ఈ కామెంట్లపై లోకేష్ స్పందించాడు. సినిమాకి మంచి రెస్పాన్స్ వస్తున్నందుకు ఆనందంగా ఉంది. అయినా ప్రేక్షకుల అభిప్రాయం కోసం ఇంకొన్ని రోజులు వెయిట్ చేస్తాను. వాళ్ల నుంచి వచ్చే కామెంట్లు అన్నింటిని విశ్లేషించుకుంటా. తదుపరి చిత్రంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటాను' అని అన్నారు. దీన్నిపై సినిమా ఫుల్ రన్ అనంతరం లోకేష్ తప్పకుండా వివరణ ఇవ్వనున్నారని తెలుస్తోంది. లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన 'ఖైదీ'..'విక్రమ్' లాంటి సినిమాలు పాన్ ఇండియాలో సంచలనం సృష్టించడంతో అతడి సినిమాలు మార్కెట్ లో బ్రాండ్ అయిపోయాయి. హీరో ని మించి లోకేష్ పేరు పాపులర్ అయింది. ఆ క్రేజ్ తోనే తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున రిలీజ్ అయింది. అన్ని చోట్ల హౌస్ ఫుల్ బోర్డులు కూడా పెట్టేసారు. కానీ బాలయ్య సినిమా 'భగవంత్ కేసరి'తో పోల్చితే 'లియో' వీక్ గానే ఉందని చాలా కామెంట్లు వినిపించాయి. తమిళనాడులోనే 'లియో' 100 కోట్లకు పైగానే రాబట్టింది. ఇలాంటి సమయంలో లోకేష్ కామెంట్లపై స్పందిస్తే అది వసూళ్ల పై ప్రభావం చూపిస్తుంది. ఫుల్ రన్ లో ఇంకా చాలా మంది అభిప్రాయపడే అవకాశం కూడా ఉంది. వాటన్నింటిపై లోకేష్ తుదిగా వివరణ ఇవ్వనున్నారు. మరి ఆయన లియో నెగిటివ్ కామెంట్లపై ఎలా స్పందిస్తారు? అన్నది చూడాలి.

## హరోం హర ఫస్ట్ లుక్ రిలీజ్.. టీజర్ రిలీజ్ పై క్లారిటీ!




టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో సుధీర్ బాబు ప్రధాన పాత్రలో, డైరెక్టర్ జ్ఞాన సాగర్ ద్వారక దర్శకత్వం లో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్టైనర్ హరోం హర. అయితే సుధీర్ బాబు చివరి చిత్రాలు ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకో పోయాయి. ఈ చిత్రం తో హిట్ కొట్టాలని ఆశిస్తున్నాడు. హరోం హర చిత్రం కి సంబంధించిన అప్డేట్ ను మేకర్స్ నేడు రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ ను విడుదల చేయగా, మంచి రెస్పాన్స్ ను సొంతం చేసుకుంది. ఆడియెన్స్ ను విశేషం గా ఆకట్టుకుంటుంది. అంతేకాక ఈ సినిమా కి సంబంధించిన టీజర్ రిలీజ్ పై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈ చిత్రం కి సంబంధించిన టీజర్ ను దీపావళి పండుగ సందర్భంగా రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. శ్రీ సుబ్రమణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు నిర్మిస్తున్న ఈ చిత్రానికి చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.